



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి


మంగళవారం, 13 మే 2025

పేజీలు 13


నిరుపేదలకు పొట్ట నింపే విషయంలో కేంద్ర ప్రభుత్వ లక్ష్యం, ఉద్దేశం ముఖ్య పాలకులకు ఫలహారం. అవును మీరు వింటుంది నిజమే. ఎంతో మంచి ఉద్దేశంతో అందరికీ పని కల్పించి ఉపాధి పొందేలా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చింది. అయితే లక్ష్యం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ప్రతి మండలంలో ఉండాల్సిన ఫీల్ అసిస్టెంట్ల కంటే అధికంగా అనధికారికంగా కొందరు అధికార పార్టీ నేతలు అనంగు శిష్యులను ఫీల్డ్ అసిస్టెంట్లుగా మార్చేసుకుని ఉఫ్..పాధిలో భారీగా చేతివాటం ప్రదర్శిస్తున్న సంఘటనలు కొన్ని వెలుగులోకి వస్తున్నాయి. మచ్చుకు ఒకటి పరిశీలిస్తే...



# అధికారమే అండగా..
# ఉఫ్..పాధి!



## సిం"గన"మలలో అంతటా అనధికారిక ఫీల్డ్ అసిస్టెంట్ల చేతివాటం

**ఆ అవినీతికి కొమ్ముకాస్తున్న కొందరు అధికార యంత్రాంగం**

**పాలక ఒత్తిళ్లతో తనిఖీ అధికారులు తలమునకలు**

**అక్రమార్జనే ధ్యేయంగా లక్ష్యాన్ని నీరుగారుస్తున్న వైనం**

### ఇది సింగనమల నియోజకవర్గపు గ్రామీణ ఉపాధి హామీ అవినీతి

సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని సింగనమల నియోజక వర్గంలోని ఓ మండలంలో ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నచోట మరో నలుగురిని అనధికారికంగా కొందరు నేతలే ఏర్పాటు చేసుకుని ఉపాధి సొమ్మును పనులు చేయకుండా చేసినట్లుగా, గతంలో వేరే ప్రభుత్వంలో చేసిన పనులను కూడా ఇప్పుడు చేసినట్లుగా రికార్డులు పుట్టిస్తూ దొంగ లెక్కలు చూపుతూ, పనికి రాని కూలీలను వచ్చినట్లుగా తప్పుడు రాతలు రాస్తూ భారీగా ఆ నియోజకవర్గంలో ఉపాధి దోపిడీ జరుగుతోందని తెలిసింది.

03



నిందితులకు పక్కాగా శిక్షలు పడాలంటే

## నేర స్థలంలో శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలు సేకరించడమే ముఖ్యం

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో " ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ " పై ఒకరోజు వర్క్ షాప్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారుల అవగాహనకు ఫోరెన్సిక్ నిపుణులచే ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నేరస్తుల శాస్త్రీయ గుర్తింపు కోసం నేర స్థలంలో ఆధారాల సేకరణ, వాటి ప్యాకేజింగ్, భద్రతా ప్రమాణాలు, సిరాలజీ, డీఎన్ఏ, టాక్సికాలజీ, సైబర్ ఫోరెన్సిక్స్ వంటి విభాగాల్లో సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ టెక్నాలజీ ఊపందుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి నేరస్తులు కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారన్నారు. అటువంటి వారిని సమర్థవంతంగా పట్టుకుని చట్టం ద్వారా శిక్షలు వేయించాలంటే పోలీసు అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని దర్యాప్తు పద్ధతులపై లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోరెన్సిక్ శిక్షణ వల్ల ఆధారాల విలువలపై స్పష్టత కలిగి, నేర విచారణను బలపర్చే శక్తి

మిగతా 3లో



## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పార్టీ శ్రేణులకు సూచించిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు సూచించారు. పట్టణంలోని తన స్వగృహంలో సోమవారం పార్టీ శ్రేణులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సారధుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించిన సభ్యులను అభినిందించారు. బూత్ స్థాయి నుండి వివిధ స్థాయిల్లో కమిటీల ఏర్పాటు చేసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. మండల స్థాయి కమిటీలు కూడా త్వరలో చేస్తామన్నారు. నాయకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కమిటీల నియామక ప్రక్రియ పూర్తి కాగానే నియోజకవర్గ స్థాయిలో మినీ మహానాడు నిర్వహించుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. పింఛన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ పై ప్రచారం చేయాలన్నారు. పక్కా ఇంటి నిర్మాణాలు, త్వరలో జారీ చేయబోయే రేషన్ కార్డులు, హెచ్చెల్సీ ఆధునీకరణ

మిగతా 2లో



**యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా**

## చోద్యం చూస్తున్న అధికారులు

పెద్దవడుగూరు. మేజర్ న్యూస్: మట్టి మాఫియా చెలరేగుతోంది. వారు విదిల్చే కాసులకు ప్రభుత్వ అధికారులు కక్కుర్తి పడుతున్నారు.రా అని ప్రజలు పహాటంగానే చర్చించుకుంటున్నారు దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కు లకు బ్రేకులు వేసేవారే కనిపించడం లేదు. చిత్రచేడు మధిర వంక చెరువు నుంచి ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వి తీసుకొని వెళుతున్నారు. మామిడి చిని సపోటా తోటలకు..

మిగతా 4లో

అర్జీల పరిష్కారంపై

## అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి




### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం :**

**సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ..**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో గార్లదిన్నె మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని ప్రజల నుంచి 360 అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలో, మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఏ మండలాల నుండి ఎక్కువ ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి వస్తున్నాయో అనాలిసిస్

మిగతా 02

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

›› మొదటి పేజీ తరువాయి

పనులు, కనీస మద్దతు ధర తో కొనుగోలు చేస్తున్న కంది, జొన్న, వరి తది తర అంశాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పొరాకు పురుషోత్తం, పార్టీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, హనుమంత రెడ్డి, లాలెప్ప, గిరిమల్లప్ప, బండి క్రిష్ణమూర్తి, టంకశాల హనుమంతు, బంగిశంకర్, ఆనంద్ రాజు, పాటిల్ మోహన్ రెడ్డి, మారుతి, ఇనాయత్, సిద్దప్ప, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి..



గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలో అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారికి కూటమి ప్రభుత్వం చక్క టి వార్త చెప్పింది ఇంతవరకు ఎదురుచూస్తున్న వారంతా కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని గుమ్మగట్ట తహసిల్దార్ శ్రీనివాసులు, కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా కొత్త బియ్యం కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దాంతో పాటు కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు మార్పులు చేర్పులకు ప్రభుత్వం అవకాశం కలిగించిందని ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగిం చుకోవాలని మండలంలోని ప్రజలకు ఆయన తెలియజేశారు.

## ఆర్‌డిటికి, ఎఫ్‌సి ఆర్‌ఏను రెన్యువల్ చేసి ఆర్డిటి సేవలు కొనసాగించాలి...




కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్ డి టి సేవ్ అనే కార్యక్రమం పై మండల వ్యాప్తంగా ప్రజలు సోమవారం కూడేరు నందు భారీ ఊరేగింపుతో కదం తొక్కారు, స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీతో వెళ్లి కళాబృందం చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఫాదర్ ఫ్రెండ్ గురించి పాటలు పాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్డిటి పేద ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఆర్ డి టి సంస్థ అందించిన సేవలను గుర్తి కొనియాడుతూ తాసిల్దార్ కార్యాలయం చేరుకుని దాదాపు రెండు గంటల పాటు ధర్నా చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలలో రాజకీయ పార్టీలకు అతీతంగా సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, పత్రికా విలేకరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఎస్సీ ఎస్టీ దళిత సంఘాల నాయకులు దళిత పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ,ఆర్ డి టి సంస్థ ద్వారాగత 70 సంవత్సరాల నుండి వికలాంగులను మొదలుకొని అన్ని వర్గాల ప్రజలకు విద్య ఉద్యోగం రాజకీయ సంక్షేమ రంగాల్లో చేయూతనిస్తూ మాకు ఆర్థిక అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలకుఎంతో దోహద పడినది అని అలాంటి ఆర్డిటిని సంస్థలు బంద్ చేయడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, వారు వాపోయారు, కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో చర్చించి,ఆర్డిటి సంస్థలు కొనసాగించేలా వెంటనే చర్యలు చేపట్టి రెన్యువల్ చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన అధికారికి సన్మానం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఈవో ఆర్ డి గా పనిచేస్తున్న నాగేశ్వర శాస్త్రి పదోన్నతి పై ఎంపీడీవోగా రొళ్ళ మండలానికి సోమవారం తహసిల్దార్ బదిలీ కావడంతో ఎంపీడీవో కార్యాలయం నందు నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న నాగేశ్వర శాస్త్రికి పూలమాలవేసి శాలువాతో సన్మానించడం జరిగింది.

## అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

›› మొదటి పేజీ తరువాయి

చేయగా అనంతపురం రూరల్, రాప్తాడు,గార్లదిన్నె లో ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకొని అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజున దాదాపు 360 మంది అర్జీ దారులు అర్జీలను ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సింగనమల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు శ్రావణ శ్రీ , జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. అలాగే రిపీటెడ్ గా వస్తున్న అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు పరిశీలించి వాటిని పరిష్కరించాలని ఆ సమయంలో ఎవరి వైపు తప్పు ఉందో గ్రహించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రానికి ఎక్కువ సంఖ్యలో ఎక్కడి నుంచి అర్జీలు వస్తున్నాయో తెలుసుకొని ఆ మండలాల్లో తర్వాత జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. ఈరోజు గార్లదిన్నె మండలంలో కలెక్టర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటుచేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో ఏ మండలాల నుండి అర్జీలు వస్తున్నాయో గ్రహించి ఆ మండల కేంద్రంలో అధికారులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఇది మంచి పరిణామం అని అన్నారు. దాదాపు 360 వరకు అర్జీలు వాటిలో రెవిన్యూ సమస్యలు, నీటి సమస్యలు, అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతుల నుండి, విద్యుత్ సమస్యలపై ఎక్కువగా వచ్చాయని వాటిలో ఇప్పటికిప్పుడు పరిష్కరించే సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన సమస్యలను త్వరి తగతిన పరిష్కరిం చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.

### అమర జవాన్ మూడే మురళి నాయక్‌కి ఘన నివాళి



ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ , కల్లి తాండ, గోరంట్ల మండల్, సత్యసాయి జిల్లా వారి ఆత్మ శాంతి కి వారి గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి,డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్,తిప్పేనాయక్, మల్లికార్జున, ఆర్డీఓ కేశవ నాయుడు,జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్,మల్లికార్జున,ఆర్డీవో కేశవ నాయుడు, డిపిఓ నాగరాజు నాయుడు,వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ,జెడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, పంచాయతీరాజ్ ప్రభాకర్ రెడ్డి సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు,డ్వామా పిడి సలీం భాష, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిబిపిఆర్ఓ గురుస్వామి శెట్టి,మార్కెటింగ్ యాడ్ పిడి సత్యనారాయణ చౌదరి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, హౌసింగ్ పిడి శైలజ,బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డి డి ఫిరోజ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి,గార్లదిన్నె తహసీల్దార్ ఈరమ్మ, ఎంపీడీవో యోగానంద రెడ్డి , మండల ఇంజనీర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం.. నిండు ప్రాణాల్ని నిలుపుదాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని ప్రీతి హాస్పిటల్ నందు పార్వతి అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ను సంప్రదించగా రక్తదాత లెజెండ్ ముఖ్య సభ్యుడు షేక్షావలికి సమాచారం ఇవ్వగా అతను వెంటనే స్పందించి గోపి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశాడు. రక్తదానం చేసిన షేక్షావలికి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండు నూరేళ్ళ ఆయుష్షు ఆరోగ్యం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ తెలిపారు.

## ఆర్డిటిని బతికించుకుందాం... మన బతుకులను బాగు చేసుకుందాం

**ఎఫ్‌సిఆర్ ఏ రెన్యువల్ చేయండి. సంజయ్ నగర్ అంబేద్కర్ నగర్ వాసులు వేడుకోలు**




కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆర్డిటిని కాపాడండి మా కుటుంబాల్లో వెలుగులను అలాగే ఉండేలా చూడాలని కనేకల్ మండల కేంద్రంలోని సంజయ్‌నగర్ కాలనీ వాసులు, సంజయ నగర్ అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు కలిసి తహసిల్దార్ కార్యాలయం వరకు సేవ్ ఆర్‌డిటి సంస్థను కాపాడుకుందాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంజయ్ నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ మాకు గత ముప్పది సంవత్సరాలుగా ఆర్‌డిటి ఓ సంస్థ మాపిల్లలకు చదువు చెప్పూ నోట్ పుస్తకాలు, పెన్ను పెన్సిల్ బట్టలు, ప్రతి సంవత్సరం పిల్లల పేరిట వారి అకౌంట్లో సేవింగ్స్ డబ్బులు జమ చేస్తూ వారి భవిష్యత్తుకు పునాది వేసింది. పై చదువులు చదివే సమయం లో వారి బాధ్యతను తీసుకొని వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తూ ఉంది. అలాంటి మాతృ సంస్థ ఉన్న ఆర్డిటి సంస్థకు పండ్స్ వచ్చే ఎఫ్‌సిఆర్‌ఏ ను కేంద్ర ప్రభుత్వము రెన్యువల్ చేయకపోవడంతో సంస్థకు వచ్చే నిధులు ఆగిపోయాయి అన్నారు. నిధులు ఆగిపోవడంతో సంస్థ సేవలు కొనసాగింపలేక పోతూ ఉంది. దీని ద్వారా పూర్తిగా నష్టపోయేది బడుగు బలహీన వర్గాల ప్రజలే కాబట్టి జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర ప్రభుత్వం కి మరియు కేంద్ర ప్రభుత్వం కి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించి పేద వారమైన మాకు సంస్థ వారి సేవలు తిరిగి కొనసాగింప చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంజయనగర్ కాలనీవాసులు అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా చిత్రలేఖనంలో మెలకువలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గ్రంథాలయాలలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా సోమవారం గ్రంథాలయాధికారి పి కమ్మన్న వారి ఆధ్వర్యంలో పిల్లలకు సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీధరన్ చే చిత్రలేఖనములో మెలకువలు నేర్పించడమైనది. అదేవిధంగా తెలుగు బోధన శిక్షకులు కళ్యాణ్ చేత పిల్లలకు తెలుగు వ్యాకరణము చదువుట రాయుట నేర్పించడమైనది. తదుపరి డాన్స్ మాస్టర్ రమేష్ చే డాన్స్ లో పిల్లలకు మెలకువలు నేర్పించడమైనది. ఆ తర్వాత పిల్లలకు క్యారం, చెస్ ఆటలతో అలరించడమైనది. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కమ్మన్న మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవుల యందు ఈ వేసవి శిక్షణ శిబిరాలు పిల్లలకు ఎంత గానో ఉపయోగపడతాయని తల్లి తండ్రులు పిల్లలను ఈ శిక్షణ శిబిరానికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమం నందు గ్రంథాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంథాలయందికారిణి, సిబ్బంది సి రాము పాఠకులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తకు అండగా మెట్టు గోవిందరెడ్డి

**రూ.50వేలు ఆర్థిక సాయం**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధి లోని హనకనహాల్ గ్రా మం నందు వైఎస్ఆర్సిపి కార్యకర్త బోయ ప్రసాద్ ప్రమాదవశాత్తు క్రిందికి పడి తలకు బలమైన గాయాలు కావడంతో వారికి రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి ఆర్థిక సహాయం 50వేల రూపాయలు సాయాన్ని ఈ సాయాన్ని స్థానిక నాయకులు సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం సెక్రెటరీ ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి హల్లి నాగరాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉడేగోళం వేమన్న మరియు రమణారెడ్డి, హనకనహాల్ సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ సుంకన్న, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి, వైసీపీ నాయకులు అనిల్, మారంపల్లి చంద్ర, పెన్న ఓబులేసు, హనుమంతరాయుడు, నాగన్న, అనిల్, యోగేష్, తిప్పేస్వామి, నరేష్, రాము, మధు, తిప్పేస్వామి, బసవరాజు, వెంకటేశ్వర్లు, బుజ్జి, లక్ష్మన్న, వార్డ్ మెంబర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితులకు పక్కాగా శిక్షలు పడాలంటే

## నేర స్థలంలో శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలు సేకరించడమే ముఖ్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

లభిస్తుంది అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లాలో నేర విచారణ ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా నిందితులకు శిక్షలు... బాధితులకు న్యాయం జరగడం వల్ల ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే దిశగా మైలురాయిగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ గారు అభిప్రాయపడ్డారు.

**ఫోరెన్సిక్ నిపుణులచే అవగాహన-శిక్షణ :** నేర స్థలం నుండి ఆధారాలను సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, సిరాలజీ, ఫోరెన్సిక్ ఫిజిక్స్, డి.ఎన్.ఎ., టాక్సికాలజీ, రసాయన, నార్కోటిక్, సైబర్, ఆడియో, వీడియో పరీక్షలకు పంపడంలో మెలకువలను ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు వివరించారు. నేర స్థలం నుండి రక్త నమూనాలను, సెమన్, వెంట్రుకలు, ఉమ్మి, పాదముద్రలు, వేలిముద్రలు సేకరించడం... మత్తు పదార్థాలు, మానవ అవయవాలు, విష పదార్థాలు, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో ఆడియోలు, వీడియోలను, మెమరీ కార్డులు, హార్డ్ డిస్క్‌లను భద్రపర్చి, ఫోరెన్సిక్ ల్యాబ్లలకు పంపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫోరెన్సిక్ నిపుణులు తెలియజేశారు.

**కీలక కేసుల ఛేదింపులో పాటించాల్సిన పద్ధతులపై సమగ్రచర్చ :** హత్యలు, అత్యాచారాలు, అనుమానాస్పద మరణాలు, రోడ్డు ప్రమాదాలు, విష పదార్థాలు, ప్రేలుడు పదార్థాలు వంటి ముఖ్యమైన కేసుల దర్యాప్తులో భౌతిక ఆధారాల సేకరణ, వాటిని ప్రాసెస్ చేసే విధానం మరియు దర్యాప్తు



అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అంశాలపై ఈ వర్క్‌షాప్‌లో ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో సమగ్రంగా చర్చించారు. నేర స్థలంలో లభించిన వివిధ రకాల భౌతిక సాక్ష్యాధారాలను ఎలా ప్యాకింగ్ చేయాలి, ఏ వస్తువులను ఏ విధంగా భద్రపరచాలి అనే విషయాలపై అధికారులు నిపుణుల నుండి విలువైన సలహాలు మరియు సూచనలు పొందారు.

**దర్యాప్తు సమయంలో ఎదురయ్యే సందేహాలపై నివృత్తి :** ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధికారులు, దర్యాప్తు సమయంలో వారికి ఎదురయ్యే సందేహాలను నిపుణులతో నివృత్తి చేసుకున్నారు. తద్వారా కేసుల విచారణను మరింత బలమైన ఆధారాలతో మరియు న్యాయమైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అవగాహనను పొందారు. అనం తపురం RFSL అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రంగనాథరెడ్డి, ఫోరెన్సిక్ సైంటిఫిక్ ఆఫీసర్ సుధారాణి, సైంటిఫిక్ అసిస్టెంట్స్ మురళీ, వెంకటేశ్వరరావులు విలువైన సలహాలు/ సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు శ్రీనివాసరావు, రవికుమార్, వెంకటేశులు, సూర్య నారాయణరెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, సైబర్ విభాగం, ఐటి కోర్ టీం, ఫింగర్ ప్రింట్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారమే అండగా..ఉఫ్... పాధి!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**విద్యార్హత లేకున్నా.. ఫీల్డ్ అసిస్టెంట్ లే!? :** సింగనమల నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ నాయకుల ఆశీస్సులతో ఆ మండలంలోని ఓ ఉన్నతాధికారి సాకారంతో కనీస విద్యారత లేని వారు కూడా ఫీల్డ్ అసిస్టెంట్లుగా చలామణి అవుతున్నారని తెలిసింది. ఆ పాలకుల ఆదేశాల మేరకే కావలసినంత ఉపాధి సొమ్మును అడ్డదిడ్డంగా తప్పుడు లెక్కలతో వెనకేసుకొస్తున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా "మేజర్ న్యూస్"కు అందిన సమాచారం. మీ కింత మాకింత సింగనమల నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో చాలావరకు గోల్మాల్ జరుగుతుంది. మీకింత మాకింత అన్న చందంగా అక్కడి ఉన్నత అధికారులు, ముఖ్య పాలకులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేస్తుండటంతో హద్దులేని అక్రమాలు ఆ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో చోటు చేసుకుంటున్నాయని తెలిసింది. మంచానికి పరిమితమైన వారిని, నడవలేని వారిని సైతం పనిచేస్తున్నట్లుగా కార్డులు ఇప్పించి వారికి సైతం పనులు చేస్తున్నట్టుగా అరకోరా డబ్బులు ఇస్తూ మొత్తానికే మేస్తున్నట్లుగా తెలియ వచ్చింది. ఒక్క అనంతపురం లోని సింగనమలలోనే ఉపాధి హామీ పనుల్లో రూ.కోట్లలోనే అవినీతి చోటు చేసుకుందని అత్యంత విశ్వసనీయ సమాచారం.

ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి అవినీతి అధికారులపై చర్యలు తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం ఉద్దేశాన్ని నీరు కార్చకుండా మంచికి, ఆకలితో ఉన్న నిరుపేదలకు పొట్ట నింపేలా ఉపాధి హామీ పనులు ఉపయోగపడేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

దీంతోపాటు ఇప్పటివరకు అనధికారకంగా నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి దోపిడీకి గురైన ప్రభుత్వ సొమ్మునువారి నుండి రికవరీ చేసి ఏవైనా అభివృద్ధి పనులకు వాడుకుంటే మంచిదని ఆ ప్రాంతపు గ్రామీణులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.



పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలకు

## పురాతన రథం సిద్ధం

### రథం పటిష్టతను పరిశీలించిన ఆర్అండ్బి ఇంజనీర్ కావ్య

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవాదాయ శాఖ అధికారులు స్వల్ప మరమ్మత్తు పనులు పూర్తి చేసి పురాతన రథాన్ని సిద్ధం చేశారు. సోమవారం దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు, గ్రామ పెద్దల సమక్షంలో పురాతన బ్రహ్మరథం పటిష్టతను రోడ్లు భవనాల విభాగం ఇంజనీర్ కావ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత రెండేళ్ల క్రితం బ్రహ్మోత్సవాల సందర్భంగా పురాతన బ్రహ్మరథం ధ్వంశమైన ఘటన భక్తులకు విధితమే. పురాతన రథం స్థానంలో ప్రత్యామ్నాయంగా మరో రథాన్ని ఏర్పాటు చేసి దేవదాయ శాఖ అధికారులు రథోత్సవాన్ని పూర్తి చేశారు. ప్రస్తుతం ఉత్సవాలకు పురాతన బ్రహ్మ రథానికి కొద్దిపాటి మరమ్మత్తు పనులు చేసి సిద్ధం చేశారు. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఆలయ అధికారి సాకే రమేష్ బాబు రథం పటిష్టతను ఇంజనీరింగ్ అధికారుల చేత తనిఖీ చేయించారు. ఇందులో భాగంగా భక్తుల సమక్షంలో పురాతన రథాన్ని ముందుకు లాగి చక్రాల పనితీరు, మరమ్మత్తు పనుల నాణ్యత పట్ల వివరాలను ఆర్ అండ్ బి ఇంజనీర్ కావ్యను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో పురాతన బ్రహ్మ రథం లాగేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, దేవాదాయ శాఖ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, తెదేపా నాయకులు మోపిడి గోవిందు, చంద్రమౌళి, నరేష్ భక్తులు పాల్గొన్నారు.

## యుద్ధ వీరుడు మురళీనాయక్‌కు ఘన నివాళి



కూడేరు మేజర్ న్యూస్: భారతదేశ రక్షణ కోసం పాకిస్తాన్ ఉగ్రవాదులతో తలపడి సుమారు12 మంది ఉగ్ర మూకాలను కాల్చి చంపి చివరికి తన ప్రాణాలను సైతం కోల్పోయిన అగ్నివీర్ వీర జవాన్ మురళీ నాయక్ కు కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామపంచాయతీలో సోమవారం సాయంత్రం గ్రామ యూత్ కమిటీ సభ్యులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యువకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వీర జవాన్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో చిన్నారులు, గ్రామంలోని పెద్దవారు, యూత్ కమిటీ సభ్యులకు మద్దతుగా నిలిచి సుమారు రెండు కిలోమీటర్ల చొప్పున కొవ్వొత్తుల ర్యాలీ (ప్రదర్శన) చేశారు. జోహార్ మురళీ నాయక్ జోహార్ మురళీ నాయక్ అంటూ నినాదాలు చేశారు.

## పేకాట శిబిరంపై దాడులు

### 6మంది అరెస్ట్... 6 బైకులు, రూ.22,350లు నగదు స్వాధీనం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనాపురం గ్రామ శివారులో ఆదివారం రాత్రి ఎస్ఐ శివ ఆధ్వర్యంలో పేకాట శివరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరు మంది జూదరులను పట్టుకొగా 5మంది పరారయ్యారని, ఆరు బైకులు స్వాధీనం చేసుకొని వారి వద్ద రూ.22,350లు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శివ తెలిపారు. పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, పోలీసులు రవి, నాగభూషణం పాల్గొన్నారు.

## కమనీయం శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్రమలై లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవా ల్లో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి , వేద పండితులు హరిప్రసాద్, భరద్వాజ్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్య పూజలు నిర్వహించారు . అనంతరం 11 గంటలకు మేళ తాళాలు, భాజా భజంత్రీలు మధ్య ,వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొని , కళ్యాణోత్సవం తిలకించారు. కళ్యాణోత్సవం అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం గావించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామ్మూర్తి స్వామీజీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను ఆలయ సాంప్రదాయం ప్రకారం శాలువా కప్పి , పూలమాలవేసి సన్మానించారు. తీర్థప్రసాదాలు , నైవేద్యాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బి.ఎన్. తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, కోశాధికారులు ఎస్సారెస్ సత్యనారాయణ, జిఎం నరసింహులు, అకౌంటెంట్ మెడబలం వెంకటేశులు, సభ్యులు రామ్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయండి

### మండల వ్యవసాయ అధికారి శుభకర్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని తమ గ్రామాల పరిధిలో ఏపీ రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను వీలయినంత త్వరలో పూర్తి చేయాలని ఏవో శుభకర్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. సోమవారం పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో ఏవో శుభకర్ సమీక్ష సమావేశం నిర్వహించి, వ్యవసాయ పథకాలపై సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. తొలుత ఏపీ రైతు విశిష్ట సంఖ్య నమోదు పురోగతిని సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన వ్యవసాయ సిబ్బందిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి 60 భూసార పరీక్షలు మంజూరైనట్లు, ఈ నెల 20వ తేదీ లోపు మట్టి పరీక్షలను పూర్తి చేసి మండల కేంద్రానికి పంపాలని సూచించారు. వ్యవసాయ సిబ్బందికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ప్రజా ప్రతినిధులు ఈ పథకానికి అనర్హులని, ఈ విషయాన్ని గ్రామస్థాయి రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే సిబ్బంది తొండ్లం సుభాష్ కీ. శే. తొండ్లం రామ్మూర్తి సతీమణి తొండ్లం లక్ష్మీదేవి రెండవ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తన మాతృమూర్తి తొండం లక్ష్మీదేవి వర్ధంతిని పురస్కరించుకుని తొండ్లం సుభాష్ విట్టల్ రుక్మిణి అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ తన తల్లి వర్ధంతి సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నిరాశ్రయులైన అనాధ వృద్ధులకు తన వంతు సహాయంగా పండ్లు, బ్రెడ్డు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాష్ భార్య తొండ్లమ్ ఉష, కుమారుడు వంశీ, కూతురు సౌమ్య, ఆశ్రమ నిర్వాహకులు బాబు పాల్గొన్నారు.




# అనంత టు కుక్కే..

## జయహో భారత్ విజయ యాత్రను ప్రారంభించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్...

**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** దేశ భద్రతకు.. సైనికుల రక్షణకు.. దేశానికి ఉన్న ఆయుధ బలానికి తోడు ప్రథమ సైనికుడై ముందుకు నడుపుతున్న ప్రధాని మోడీకి ఆ దైవ బలం మరింత తోడవ్వాలన్న సంకల్పంతో జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తలపెట్టిన విజయ యాత్ర బస్సు ను సోమవారం రాంనగర్ కార్యాలయం వద్ద జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సి.వరుణ్ జండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా వివిధ వాహనాల్లో 100 మందికి పైగా జనసైనికులు టీ.సీ.వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురం నుంచి కుక్కి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి పయనమయ్యారు. వెట్రివేల్ మురుగన్ కి హరోం హర అంటూ జన సైనికులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్ మాట్లాడుతూ.. మంగళవారం కుక్కి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో దేశ రక్షణకు ప్రత్యేక పూజలు, మహా సంకల్ప అభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ దైవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వరుణ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శిలు ఇండ్ల కిరణ్ కుమార్, చొప్ప చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శిలు పురుషోత్తం రెడ్డి, జయమ్మ, కృష్ణమూర్తి, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, కమటం వెంకటనారాయణ, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, వెంకటరమణ, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోవాహనంపై విహరించిన నరసింహస్వామి





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుద్ధ బహుళ పౌర్ణమి సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు గోవాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు వేకువ జామునే సుప్రభాత సేవలో భాగంగా నరసింహ స్వామి మూలమూర్తికి మహాభిషే కం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి సతీ సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై ఉంచారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి ఉత్సవమూర్తులను గోవాహనంపై కొలువు దీర్చారు. తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, సతీ సమేత ఉత్సవమూర్తులను ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. నరసింహ స్వామి గోవాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం లక్ష్మీ వల్లభుడు శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుమునుపు ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి భాజా భజంత్రీల నడుమ పల్లకిలో ఊరేగింపుగా వాహనం వద్దకు తీసుకువచ్చారు. శేష వాహనంపై ఉత్సవమూర్తులను కొలువు దీర్చి ఆలయము చుట్టూ ఊరేగించారు. భక్తులు శ్రీవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.




# ఔను..! హాజరు కొంటాం..!

## ఆర్ఐఓ కు చెప్పుకోండి..


## అకాడమీలను అడ్డుకునే సాహసం చేయలేరు...

## అధికారుల ఉదాసీనత

## "కారుణ్య" బరితెగింపు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

పిల్లి గుడ్డిదైతే అన్న సామెత ఇక్కడ గుర్తుకు రాకమానదు. ఔను.. ఇది ముమ్మాటికి వాస్తవం. విద్యార్థులకు ఎంతో కీలక దశ అయిన ఇంటర్మీడియట్ విద్యలో ఎడ్యుకేషన్ క్రైమ్ కి పాల్పడుతున్న అకాడమీలకు ముక్కుతాడు వేయాల్సిన అధికారులు కాసుల కక్కుర్తితో కళ్ళు మూసుకుంటే ఏం జరుగుతుందో అంతకుమించి జిల్లా కేంద్రమైన అనంతపురంలో జరుగుతోందనడానికి పలు అకాడమీలే ప్రబల నిదర్శనం. విద్యార్థుల తల్లిదండ్రుల కలలే కాసుల రాబడిగా మార్చుకున్న ఈ అకాడమీలు పాల్పడుతున్న దొడ్డి దారి చివరికి విద్యార్థులను ఏ దిశకు చేర్చుతుందో అన్న ఆందోళన విద్యావేత్తల్లో వ్యక్తం అవుతుంది. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అయ్యవార్లు సక్సెస్ కు షార్ట్ కట్ లు నేర్పిం చడమే కాకుండా ఏ విధంగా అడ్డదారులు తొక్కలో హాజరు విషయంలోనే నేర్పిస్తున్నారు. ఈ విధమైన అడ్డదారులు తొక్కడం తప్పేమీ కాదు అన్నట్టుగా అకాడమీలు వ్యవహరించడం వల్ల భవిష్యత్తులో ఏ సమస్య ఎదురైనా... ఇలాంటి అడ్డదారులు దొడ్డిదారులే వెతకడం ప్రారంభిస్తే వారి భవిష్యత్తు ఏమవుతుందో అన్న ఆందోళన సామాజిక వేత్తలు సైతం వ్యక్తం చేయడం గమనార్హం.




### ఔను.. హాజరు కొంటాం.. ఆర్ఐఓకు చెప్పుకోండి.. కారుణ్య బరితెగింపు..

ఔను.. విద్యార్థులకు అటెండెన్స్ కోసం కళాశాలలతో టై అప్ అయ్యి దొడ్డిదారిలో హాల్ టికెట్ల కోసం విద్యార్థుల చేత్తోనే డబ్బులు కట్టించి హాజరు కొన్నాము. కొంటాము.. కొనబోతాము కూడా కారుణ్య బరితెగింపు సమాధానం దేనికి సంకేతం. ఆర్ఐఓ తో చెప్పుకోండి అన్న రేంజ్ లో వారు సమాధానం చెబుతున్నారంటే..!! అందుకు కారణం ఎవరు..? ముమ్మాటికి అధికారులే. అన్ని విషయాలు ఆధారాలతో సహా తెలిసినా.. ఆ అధికారి చర్యలు తీసుకోకుండా తిలా పాపం తలా పిడికెడు అన్న ఫార్ములాతో ముందుకెళ్తున్న కారణంగానే కారుణ్య వంటి అకాడమీలు తమను అడ్డుకునే సాహసం చేయలేరంటూ విర్రవీగుతున్నాయి. ఇలాంటి విపరీత ధోరణి సమాజానికి మంచిది కాదు. చదువుల పందేరంలో విలువలకు పాతరేస్తే భవిష్యత్తు అనర్థాలకు ఎవరు బాధ్యత వహిస్తారు..? ఇప్పటికైనా ఆర్ఐఓ హాజరు అంగట్లో సరుకుగా కొంటున్న కారుణ్య వంటి అకాడమీ లకు, కాసులకు హాజరును అమ్ముకుంటున్న (వి-స్) కళాశాలలకు ముక్కుతాడు వేసేరా..?

# యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

# చోద్యం చూస్తున్న అధికారులు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ మట్టి ఉపయోగ పడుతుండడంతో చెరువులోని మట్టిని ఎక్కడ పడితే అక్కడ ఎక్సకవేటర్లతో తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే.. గ్రామ చెరువు నుంచి ఈ మట్టి తరలింపు తరలింపు విషయం కొంతమంది రైతులు అధికారులకు తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు... అధికారులుకు ముడుపులు మూడుతున్నాయా ఈ వ్యవహారం అంతా ఒక నాయకుడు కనసన్నంలో జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో మట్టి తరలిస్తే భూగర్భ జలాలు ఇంకిపోయి తాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి తవ్వకాలను ఆపాలని రైతులు కోరుతున్నారు ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో గ్రామ సచివాలయాలు అందులో వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ కార్యదర్శులు, పోలీసులు గ్రామస్థాయలోనే ఉంచినప్పటికీ మట్టి తవ్వకాలు మాత్రం బహిరంగంగా జరుగుతు న్నప్ప టికీ పట్టించుకుంటున్న దాఖలా లు లేవు. ఫిర్యాదులు వస్తే చు ట్టం చూపుగా వచ్చి చూసి వెళ్తున్నారు తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు కొందరు అధికారులు చూసి చూడనట్లు వివరిస్తూ



వివరిస్తున్నారు మాకెందుకులే అని చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు నాయకులు అండదండలు ఉండడంతో విచ్చలవిడిగా తాగుతున్నారు ఉండడంతో ప్రభుత్వ సిబ్బంది కూడా ఇచ్చిన కాడికి పుచ్చుకొని తమకెందుకులే అన్నట్లు వివరిస్తున్నారు

### ఈ విషయమై తహసిల్దార్ వివరణ కోరగా.. మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు



మండలంలో ఇసుక, మట్టి తరలింపునకు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు. ఒకవేళ ఎవరైనా ఇసుకను తరలించాలని అనుకుంటే మెన్స్ అండ్ జియాలజీ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు హెచ్చరించారు.

**ఉషారాణి, తహసీల్దార్, పెద్దవడుగూరు**

# పంచాయతీ సమితి గ్రామపంచాయతీ పునర్ వర్గీకరణ పై చర్చ

**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజ నాయుడు అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీఓలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు, డివిజినల్ పంచాయతీ అధికారి విజయ్ కుమార్ సమక్షంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ సమితి - గ్రామ పంచాయతీ పునర్వర్గీకరణ మెమోలో పేర్కొన్న అంశాలపై సమగ్రంగా చర్చించారు.గ్రామ పంచాయతీలను జనాభా, ఆదాయ వనరులు, అభివృద్ధి స్థాయిలను ఆధారంగా తీసుకుని వర్గీకరించే విధానం గురించి వివరించారు. ప్రభుత్వ



మెమో ప్రకారం గ్రామ పంచాయతీలను స్పెషల్ గ్రేడ్, గ్రేడ్ -1, గ్రేడ్ -2, గ్రేడ్ -3 వర్గాలు గా విభజించారు అని తెలిపారు పూర్వం అయిదు గ్రేడ్ లు గా ఉండేవని తెలుపుతూ.. వీటి పైన ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిపై తదుపరి చర్యలకు గౌరవ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు.

## ఉపాధి హామీ కూలీలకు బకాయి బిల్లులను చెల్లించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఏవో కు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా గత మార్చ్ నుండి ఇప్పటి వరకు రావలిసిన డబ్బుల్లో కేవలం 4 వారాలు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా 6 వారాల మొత్తం రావాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల బాధలను అర్థం చేసుకొని పెండింగ్ డబ్బులు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, జిల్లా నాయకులు మల్ రాయుడు, కుళ్లాయప్ప, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చైర్మన్ పదవి యాదవులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు



పామిడి. మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో 20 కార్పొరేషన్లకు చైర్మన్ పదవులను భర్తీ చేయడంలో భాగంగా అనంతపురం జిల్లా యాదవులకి స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పామిడి మండలం యాదవులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల యాదవ నాయకులు పెరమసాని రామాంజనేయులు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గానికి చెందిన వెంకట శివుడు యాదవ్ కు తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగాను రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు అధ్యక్షుడిగాను పదవులు కేటాయించినందుకు మండల యాదవ కులస్తులందరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరమసాని రామాంజనేయులు, దిట్టాఈశ్వరయ్యాయాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు ప్రతాప్ యాదవ్,తిమ్మప్పయాదవ్, పుంజా కృష్ణారావుయాదవ్, ఓబిరెడ్డియాదవ్, పెద్దిరెడ్డి యాదవ్, రంగస్వామియాదవ్,పుంజా నాగరాజుయాదవ్, ఓబులయ్యాయాదవ్ వీరప్పయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా జన్మదిన వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కదిరి పట్టణంతోపాటు నియోజకవర్గం లోని పలువురు వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే భాషకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణానికి చెందిన 24 వ వార్డు వైసిపి నాయకులు సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చాంద్ బాషా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ని మాజీ ఎమ్మెల్యే శాలువా కప్పి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కటిక ఇబ్రహీం, అల్లాబకాష్, షామీర్, ఫయాజ్, నయాజ్, నవాజ్, జబీబుల్లా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## లోలూరు క్రాస్ నుండి మదిరేపల్లి వరకు రహదారి ఏర్పాటు చేయాలని వినతి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రజా సమస్య పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి వినతి పత్రం బండారు కుళ్లాయప్ప ఇవ్వడం జరిగింది. కలెక్టర్ తో కుళ్లాయప్ప మాట్లాడుతూ శింగనమల మండలం లోలూరు గ్రామం నుండి గార్లదిన్నె మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి విద్యార్థులు ప్రతిరోజు వెళ్లి రావడానికి గుంతలు పడిన రోడ్డు నందు చాలా ఇబ్బందులు పడుతున్నారు, తరుచుగా వాహనదారులు గుంతలు నందు కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారు,కావున దయచేసి లోలూరు గ్రామానికి రహదారి ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పంచాయతీరాజ్ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించాలని తెలియ చేశారు.

## ఎంపీడీవోను కలిసిన జనసేన నాయకులు

పరిగి మేజర్ న్యూస్:నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రెడ్డప్పను సోమవారం మర్యాదపూర్వకంగా జనసేన నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందచేసి నూతన ప్రభుత్వం లో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని కోరారు. మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు ఎలా జరుగుతుంది అని విచారించారు. ఈ కార్యక్రమంలో మోద శివ రమేష్ వి ఎన్ స్వామి విష్ణు హనుమంతు అనిల్ వెంకీ పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వంలో హంద్రీనీవాపై నిర్లక్ష్యం

- అయినా కూటమి ప్రభుత్వంపై నిందలా? - హంద్రీనీవాపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- వైకాపా నాయకులకు ఎమ్మెల్యే కాలవ సవాల్...



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించింది. గంపెడు మట్టికూడా తీయలేదు. నేడు చంద్రబాబు నేతృత్వంలో హంద్రీనీవా ప్రాజెక్టు అభివృద్ధి పనులు ప్రారంభిస్తే, కూటమి ప్రభుత్వంపైనే నిందలు వేయడం సిగ్గుచేటని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వైకాపా నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని తన స్వగృహంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంత ఉందో నిగ్గు తేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టు ను వైఎస్ జగన్ పాలనలో పట్టించు కున్న పాపాన పోలేదని ఆరోపించారు. ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి లు మీ పాలనలో ఏమి చేశారో చెప్పగలరా ? అంటూ ప్రశ్నించారు. వారికి దమ్ముంటే 2014 నుండి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత? అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, మీరు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. రాయలసీమకు రావాల్సి న నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వ నాశనం చేసి, చరిత్ర హీనులుగా మిగిలిన, వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు.

## భవిష్యత్తుపై ఆశతో మొలకల పున్నమి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భవిష్యత్తుపై ఆశతో రానున్న ఖరీఫ్ సీజన్లో సకాలంలో చాలినంత మేర వర్షాలు కురిసి అధిక దిగుబడులు పొంది గ్రామ సీమలు శాంతి సౌభాగ్యాలతో వెల్లు విరియాలని సోమవారం మండల పరిధిలోని ఈదులపల్లి లో గ్రామ రైతాంగం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మొలకల పున్నమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా ఖరీఫ్ సాగుకు సిద్ధం అవుతున్న సమయంలో తమ గ్రామాల్లో శాంతి సౌభాగ్యాలు, పాడి పంటలతో నిలవాలని తమ జీవనాధారమైన పంటలు కు చీడ పీడలు ఆశించకుండా, అధిక దిగుబడులు రావాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందన్నారు. 9వ రోజు కుంపట్లలో మొలకెత్తిన మొలకలను చిన్నారుల తలపై ఉంచుకుని గ్రామంలో ప్రతి ఇంట పూజలు అందుకుంటూ దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో చిన్నారులు ప్రత్యేక వేషధారులై తలపై ఉంచుకుని గ్రామ వీధులలో ఊరేగించడాన్ని గ్రామస్తుల అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులందరూ నిర్వహించుకుంటు న్నారు. గ్రామం సిరి సంపదలతో సుఖశాంతు లతో ప్రశాంతంగా మెలగాలని ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందన్నారు.

## ప్రశాంత గ్రామాల్లో వైకాపా ఆజ్యం పోస్తోంది

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ప్రశాంతంగా ఉంటున్న గ్రామాల్లో వైకాపా నాయకులు చిచ్చుపెట్టి కక్షలు పోస్తున్నారని కూటమి నాయకులు మండిపడ్డారు. స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో సోమవారం నాయకులు, విలేకరుల సమావేశం నిర్వహించారు ముందుగా అగ్ని వీరా జవాన్ మురళి నాయక్ సంతాప సూచికగా రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో మామిడి చెట్లు నరకడం గడ్డివాములు కాల్చి వేయడం జరుగుతుందని ఇవన్నీ గ్రామాల్లో కక్షలు రేపేందుకు వైకాపా నాయకులు శరభ రెడ్డి గుడూరు సూర్యనారాయణ రెడ్డి చేస్తున్నారని విమర్శించారు లక్ష్మంపల్లిలో ఏ పార్టీకి సంబంధం లేని వ్యక్తి గడ్డివామిని కాల్చివేశారు ఆ గ్రామంలో ఏనాడు ఇలాంటి సంఘటనలో జరగలేదు. ఇలా రైతులపై ప్రతాపం చూపడం ఏమిటని మండిపడ్డారు గ్రామంలో రెచ్చగొట్టేలా చేసి భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా లక్ష్యంగా వైపాక నాయకులు పెట్టుకున్నారని ప్రశాంతంగా ఉంటున్న గ్రామాలపై కాదు మీ ప్రతాపం మా మీద చూపాలన్నారు. అనంతరం వారు లక్ష్యం పల్లి లో దగ్ధమైన గడ్డివాము రైతు ఇంటికి వెళ్లి పరామర్శించి తెదేపా నుంచి సాయం అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు.



## ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి 68 పిటీషన్లు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 68 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్తి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## బావుల పునరుద్ధరణ కార్యక్రమానికి భూమిపూజ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల అధ్యక్షురాలు దాసరి సునీత ఆధ్వ ర్యంలో సోమవారం ఉపాధి హామీ పథకం కింద బుక్కరాయ సముద్రం పంచాయతీలో మెట్ల బావుల పునరుద్ధరణ (కోనేరులు) శ్రీ విశ్వేశ్వర స్వామి గుడి సన్నిధిలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎ పి ఓ సుజాత, పి ఆర్ జే ఈ మద్దిలేటి, ఈ సి శివరామ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే



గార్లదిన్నె మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ , నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని,ప్రజల నుండి వివిధ సమస్యల పై అర్జీలు స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి , మండల అధికారులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి - మంత్రి సవిత



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెనుకొండ లోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో మెగా జాబ్ మేళాను ప్రారంభిస్తున్నామన్నామని నిరుద్యోగ యువతీ, యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 60 కంపెనీలో పాల్గొని దాదాపు 2000మందికి కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళాలో టెక్ మహేంద్ర, ఎడ్యుబ్రిడ్జ ఇండియా (క్యాప్ జెమినీ), హుండాయ్ మోటార్స్, టాటా ఎలక్ట్రానిక్స్, జే వై సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్, విప్రో జెన్పాక్ట్, టెక్ ఫిష్ సాఫ్ట్వేర్ డాక్టర్ రెడ్డీస్ జయలుకాస్, కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, క్విజ్, కార్ప్, గ్రీన్ టెక్, మెట్రో టెక్ సొల్యూషన్స్ ఆల్ సెక్, టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, బిట్స్ ఎల్ సాఫ్ట్ సొల్యూషన్స్, ఎంపవర్మెంట్ సొల్యూషన్, అడక్కో సొల్యూషన్స్, అగైల్ ఎయిర్పోర్ట్ సర్వీసెస్, ఎ ఐ ఎల్ డిక్సాన్ లాంటి 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ మెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ.10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని మంత్రి సవితమ్మ తెలిపారు. నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉపాధి పొందాలని కోరారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రాణంతా వ్యాధులు ఐనా ఎయిడ్స్ హెచ్ ఐ వి వ్యాధులు పై ప్రజా లకు విధి నాటకాలతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఎం ఆర్ డిఎస్ సరోజమ్మ కళా బృందంతో వీధి నాటకములు గోరంట్ల బస్టాండ్ లో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూడకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ క్షయ సంబంధిత వ్యాధులు గూరించి సుఖ వ్యాధులు వాటి చికిత్స, కండోమ్ యొక్క ఉపయోగము ప్రజలకు తెలియపరిచారు. హెచ్.ఐ.వి ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో ఎం ఆర్ డీఎస్ సరోజమ్మ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో గోరంట్ల వైద్య సిబ్బంది, జన జాగృతి పి.యూ పెనుకొండ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఎంఈఏ అశోక్, ఏ. న్.యం హరిత, ఓ.ఆర్.డబ్ల్యూ నీలా, పిఇ లు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మూడు రూపాలలో దర్శనమిచ్చిన చెన్నకేశవుడు

**ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు 9వ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం వసంతోత్సవం, మధ్యాహ్నం చక్రస్నానం, సాయంత్రం హంస వాహనం రూపాలలో భక్తులకు చెన్నకేశవ స్వామి దర్శనమిచ్చారు. తొలుత అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్ లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. వాహనానికి ఉభయ దాతలుగా వ్యవహరించిన డివి. వెంకటేశులు (చిట్టి) అండ్ సన్స్, వంక దారి సత్యనారాయణ కుటుంబ సభ్యులు, తిరుచానూర్ హరిప్రసాద్ వారి కుటుంబ సభ్యులు, రంగా మన్నార్ రవి కృష్ణ వినోద్ కుమార్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ 9వ రోజు స్వామివారు బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత వారికి వసంతోత్సవం నిర్వహిస్తామన్నారు. తదుపరి చక్ర స్నానంలో ఇప్పటివరకు స్వామివారికి జరిగిన పూజలలో దోషాలు ఏమైనా ఉంటే, వాటి నివారణకు పూజలు, తాప ఉపశమనానికే చక్రస్నానం చేయించడం జరిగిందన్నారు. తదుపరి తీరుబంజన సేవ జలపడం జరిగిందన్నారు. స్వామివారికి జలముతో, పసుపుతో, చందనముతో, పంచామృతాభిషేకముతో అభిషేకాలను చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రమణ మహర్షి ఆశ్రమంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు సైదం వ్యవసాయ క్షేత్రం నందు వెలసిన రమణ మహర్షి ఆశ్రమంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్దల మధ్య సోమవారం నిర్వహించారు. రమణ మహర్షి ఆశ్రమం నిర్వాహకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణాచలేశ్వరుని నామస్మరణతో ఆ ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రమణ మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఒంటిగంట నుంచి నారాయణ సేవ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు చిప్పల వెంకప్ప తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతే లక్ష్యం..



**రామగిరి మేజర్ న్యూస్ :** గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని మనకు తెలిసిన విషయమే నేడు అదే బాటలో కనగానపల్లి మండలానికి చెందిన ముత్తుకుంట్ల గ్రామస్తులు దాన్ని ఆచరణలోకి తీసుకొస్తున్నారు. రాయలసీమ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణను తీసుకున్న సిడిసి లు శిక్షణ అనంతరం గ్రామాలలో రోడ్లు, ఇంటి ఆవరణంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాయలసీమ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాకు గ్రామాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి పరిసరాలను ఎలా శుభ్రం చేసుకోవాలి ,బాల్యవివాహాలను ఎలా అరికట్టాలో వంటి సమస్యలను గూర్చి మాకు శిక్షణ అందించడం జరిగిందని మేము వాటిని ఆచరణలోకి తీసుకొస్తున్నామని వారు తెలియజేశారు.అనంతరం వీరు గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దాలని గ్రామసభను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామ సభను నిర్వహిస్తామని, ఈ సభలో గ్రామాభివృద్ధి గురించిన సమస్యలను చర్చిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, తిప్పేస్వామి, అరుంజ్యోతి, నిర్మలా, నాగముని, పద్మా, లక్ష్మీదేవి, పెద్దన్న, విజయ్ , హర్ష, ముత్యాలమ్మ, సునీత, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ వైద్యాధికారిణిగా డా. సిఎం అయిషా తశ్నీం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ డాక్టర్ గా సీ ఎం ఆయుషా తస్నేమ్ భాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇంతకు మునుపు హిందూపురం అర్బన్ హెల్త్ సెంటర్ లో నేషనల్ హెల్త్ మిషన్ కింద వైద్యాధికారిగా పనిచేస్తూ రెగ్యులర్ అయి ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆమెకు స్వాగతం పలుకుతూ కంగ్రాట్యులేషన్స్ తెలియజేయడండం జరిగింది. ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా అన్నమయ్య జయంతి ఉత్సవాలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంఎదుట ఉన్న అన్నమయ్య విగ్రహం వద్ద అన్నమయ్యసేవా మండలి ఆధ్వర్యంలో అన్నమయ్య జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా అన్నమయ్య సేవా మండలి అద్యక్షుడు పోరాళ్ల పుల్లయ్య, శిష్య బృందం గోవిందరాజు, నాగార్జున, మల్లికార్జున, పోతిరెడ్డి, నరేంద్రరెడ్డిలుగోవింద నామాలతో నగర సంకీర్తన, అన్నమయ్యకు పూజా కార్యక్రమాలు జరిగాయి.

# గౌతమ బుద్ధుని బోధనలు నేటి మానవాళికి ఆదర్శం

**-యోగా అసోసియేషన్ అధ్యక్షులు సోమేశ్వర రెడ్డి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గౌతమి బుద్దిని బోదనలు నేటి మానవాళికి ఆదర్శ జిల్లామని యోగా అసోషియేషన్ అద్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి అన్నారు. గౌతమ బుద్ధుని పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాలలో ఉన్న గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ' సోమేశ్వరరెడ్డి మాట్లాడుతూ..గౌతమ బుద్ధుని బోధించిన ప్రేమ శాంతి ధ్యాన మార్గాలలో నేటి మానవాళికి ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మీ, అధ్యాపకులు వనిత, సీనియర్ అసిస్టెంట్ మునిస్వామి నాయుడు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్ అమర్ రహే

**-ఆటోనగర్ యూనియన్ నాయకులు మురళి నాయక్ కు అశ్రునివాళి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** భారతమాత ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్ దేశం కోసం పాకిస్తాన్ ఉగ్రవాదులతో విరోచత పోరాటం చేసి అసువులు బాషాడని వీర జవాన్ మురళి నాయక్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ షామీర్ , వైస్ ప్రెసిడెంట్ బాబు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఆటోనగర్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో వీర జవాన్ మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పించారు .అశ్రునివాళులతో మురళి నాయక్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ యువత వీర సైనికుడిని ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో పాల్గొనడానికి ముందుకు రావాలన్నారు మురళి నాయక్ లేని లోటు వారి తల్లిదండ్రులకు ఎవరో తీర్చలేరని అలాంటి సైనికుని కన్న తల్లిదండ్రులకు పాదాభివందనం చేస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆటోనగర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

### – వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మానిపల్లి నరసింహమూర్తి



మడకశిర మేజర్ న్యూస్: భారతదేశ చేపట్టిన సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో జరిగిన యుద్ధంలో వీరోచిత మరణం పొందిన మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి నేడు గోరంట్ల మండలం కళ్లి తండాకు విచ్చేస్తున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని నాయకులకు వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు జమ్మాని పల్లి నరసింహ మూర్తి సూచించారు.. వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విచ్చేస్తున్నారన్నారు. కావున నియోజకవర్గం లోని వైస్సార్సీపీ నాయకులు, రాష్ట్ర జిల్లా మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గోరంట్ల మండలంలోని గుమ్మయ్య గారి పల్లి క్రాస్ వద్దకు చేరుకోవాలని వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి సూచించారు.

## ఘనంగా గౌడ చంద్రమ్మ మారమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### – హాజరైన వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, నాయకులు



గుడిబండ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని హెచ్ఆర్ హట్టి గ్రామంలో వెలసిన గౌడ చంద్రమ్మ మారమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ హాజరయ్యారు. తొలుతగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాలు కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. అనంతరం అర్చకులు నాయకుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలను అర్చకులు వారికి అందజేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ దేవస్థానానికి తన వంతుగా 50వేల రూపాయలను ఆర్థిక సాయంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్ , స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదు లు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్ మృతి దేశానికి తీరని లోటు

### – సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ



గుడిమండ, మేజర్ న్యూస్: జవాన్ మురళి నాయక్ మృతి దేశానికి తీరనిలోటని గుడిబండ మేజర్ సర్పంచ్ కరుణాకర్ తెలిపారు. తొలుతగా జవాన్ మురళి నాయక్ మృతికి వారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో సోమవారం జవాన్ మృతి పట్ల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ%శీ% చేపట్టిన సింధూర్ ఆపరేషన్ లో భాగంగా 14 మంది పాకిస్తాన్ శత్రువులను హతమార్చి వీరమరణం పొందిన మన మురళి నాయక్ నేటి యువతకు స్ఫూర్తి ధాయకమకమన్నారు. ఈ దేశం లోని ఎంతోమంది యువతకు మురళి నాయక్ ఆదర్శమన్నారు.. ఈ కార్యక్రమంలో గుడిబండ మేజర్ సర్పంచ్ జీవి కరుణాకర్ గౌడ్ సీసీ గిరి సర్పంచ్ గౌడ, సీనియర్ జర్నలిస్ట్ బిహెచ్ రాయుడు, ఎంపిటిసి జి జి శశిధర్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, వెలుగు ఏసీ ఎస్ ఆర్ నాగరాజు, వీఆర్ఏ నరసింహమూర్తి, శంకర్ గల్లు నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ గిరిధర్, యువ నాయకుడు మంజు, హైకోర్టు అడ్వకేట్ నాగరాజ్, దళిత నాయకులు బసవరాజు లక్ష్మణ నరసయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు పి రవి నటరాజ్, సతీష్, తిమ్మప్ప, తిప్పేష్ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న 11 మంది వ్యక్తులు అరెస్ట్

### – 1,28,000 నగదు, 10 సెల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన సీసీ గిరి గ్రామ శివారులో జూద స్థావరంపై రూరల్ సిఐ రాజకుమార్ తన సిబ్బందితో కలసి సోమవారం దాడులు నిర్వహించారు. జూదం ఆడుతున్న 11 మంది వ్యక్తులను పట్టుకొని వారిపై కేసులు నమోదు చేశామని పోలీస్ అధికారులు తెలిపారు. జూదరుల నుండి 1,28000 రూపాయల నగదును అదేవిధంగా 10 మొబైల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలను పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 11 మంది జూదరులలో ముగ్గురు ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తున్నారని, పారిపోయిన ఇద్దరు జూదరులను త్వరలోనే పట్టుకుంటామని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజకుమార్, గుడిబండ ఎస్సై, కానిస్టేబుళ్లు రమణ, రామప్ప అదేవిధంగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి నమూనాల సేకరణపై శిక్షణ కార్యక్రమం

### – భూసార పరీక్ష పత్రాలు పంపిణీ



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :మట్టి నమూనా పరీక్ష లతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ 2025 సంబంధించి మండలంలో మొత్తం 560 మట్టి నమూనాల సేకరణ చేస్తున్నట్లు ఏవో తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రం లోని రైతు హైదర్ వలి పొలంలో మట్టి నమూనా సేకరణ అంశంపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వర్షాధార భూములలో ప్రతి మూడు సంవత్స రాలకు ఒకసారి, నీటి వసతి కింద మూడు పంటలకు ఒకసారి పరీక్ష చేయించుకుంటే మంచి దని తెలిపారు. పోషక పదార్థాల గురించి కాక భూమి లోని చౌడు గుణాలను, సున్నం శాతా న్ని, నేల కాలుష్యాన్ని గుర్తించేందుకు కూడా ఈ యొక్క మట్టి పరీక్ష చేయించుకోవాల్సిన అవసరం రైతులకు ఉంది. ఈ విధంగా చేయించుకున్న తర్వా త దానికి అనుగు ణంగా చేసిన ఎరువు ల సిఫారసులు బట్టి మనం మన పొలాల లో ఏ ఏ ఎరువులను చల్లుకోవాలి. మట్టి పరీక్ష ద్వారా మనకు తెలుస్తుంది అని వ్యవసాయ అధికారి వివరించడం జరిగింది. అలాగే మట్టి నమూనా సేకరించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త లపై , అలాగే 2024 ఖరీఫ్ సంబంధించి భూసార పరీక్ష పత్రాలు ఇదివరకే ఆయా గ్రామాల్లో రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందించే సిఫారసు మేరకు ఎరువులు ఎలా వాడాలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, రైతు సేవా కేంద్ర సిబ్బంది యుగంధర్, ధనలక్ష్మి, ఇంతియాజ్ , ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండ లంలోని ముత్యాల చెరువు రెవెన్యూ గ్రామంలో గల వరిగిరెడ్డిపల్లి పల్లి గ్రామ రైతులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో ధర్నా చేపట్టారు. రైతులు మాట్లాడుతూ మా హక్కులు కలిగిన సర్వే నంబర్లు 20/1.%స%, 36 41/4, 42, 45/5, 50-9, 57, 69 సర్వే నంబర్లలో రైతులకు వారి వారి హక్కులకు సంబంధించి కాకుండా ఓ రైతు కు ఎక్కువగాను మరో రైతు కు తక్కువ గాను గతంలో రెవెన్యూ అధికారులు వీఆర్వోలు సర్వే చేసిన తప్పిదాలు కారణంగా ప్రస్తుతం తాము గొడవ పడాల్సి వస్తోందని రైతులు పేర్కొన్నారు. మా సమస్య పరిష్కరించకుంటే దశలవారీగా ఆందోళన చేపడతామని రైతులు శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, చెన్నారెడ్డి, రామిరెడ్డి, రంగారెడ్డి ,నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వివి రమణ, శ్రీరాములు, హెచ్చరించారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని నిరసన



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని 34వ వార్డు పరిధిలో ఇల్లు లేని అర్హులైన వారు సర్వే నంబర్ 1778-1 లో ప్రభుత్వ భూమిలో నీళ్లు నిర్మించుకొని జీవనం చేస్తున్నారని, ఇంతవరకు ఆ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించ లేదని వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం ఆర్ సి పి ఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో జిల్లా కార్యదర్శి నాగన్న, నియోజకవర్గ కార్యదర్శి శేఖర్ లు తాసిల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు రెండేళ్లుగా ఇల్లు నిర్మించుకొని ఉన్నారని వారికి మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్ రోడ్డు, సౌకర్యాలు లేవన్నారు. కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అలాగే అర్హులైన పేదలందరికీ వారి పేరిట పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వప్న సుగుణమ్మ ,రవణమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలో ప్రసిద్ధి చెందిన చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికీ అభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించారు.. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు మహా మంగళహారతినిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కరాటే విన్యాసాలలో కదిరి విద్యార్థులు



కదిరి, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పామిడి ప్రభుత్వ హైస్కూల్లో మాస్టర్ విక్టర్ నిర్వహించి నటువంటి అనంత డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ అండ్ లోగో ఆవిష్కరణ ప్రోగ్రాంలో అనంత పురం, సత్యసాయి జిల్లాలలోని కరాటే మాస్టర్లు పాల్గొని వాళ్ల యొక్క విద్యార్థులతో సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం అండ్ ఫిజికల్ ఫిట్నెస్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఆ కార్యక్రమం లో సత్యసాయి జిల్లా కదిరి కరాటే మాస్టర్ అక్బర్ అలీ విద్యా ర్థులు పాల్గొని అద్భుతంగా సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఫైట్ మాస్టర్ అశోక్ పాల్గొన్నారు. మాస్టర్ అక్బర్ అలీ విద్యార్థులు చేసినటు వంటి విన్యాసాలను చూసి విద్యార్థులకు అభినందించారు. అలాగే విద్యార్థులకు మొహమ్మద్ అసాద్, హానిక రాయల్, భవ్య, మోక్షిత్, బద్రి లకు ధ్రువీకరణ పత్రాలని మెడల్స్ ని అందజే శారు. ఈ కార్యక్రమం లో ఫైట్ మాస్టర్ అశోక్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మా యిలకు శారీరక దృఢత్వంతో పాటు తమను తాము రక్షించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించే విధంగా అడుగులు వేయాలని కోరారు అలాగే స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉన్న టువంటి సర్టిఫికెట్ ని టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడు శాతం కు పెంచినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదం డ్రులు మహబూబ్ బాషా, వీరేష్ పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని భారతి ఆధ్వర్యంలో సోమవారం భూసార పరీక్షల కొరకు మట్టి సేకరణ నిర్వహిం చారు. ఏవో భారతి మాట్లాడుతూ భూసార పరీక్షల వలన రైతులకు తన భూమిలో ఉన్న పోషకాలు. ఆమ్ల, క్షార గుణాలపై అవగాహన వచ్చి పంటకు ఏ మోతాదులో ఎరువులు వాడాలో నిర్ధారణకు వస్తారని, పోషకాల లోపాలను తెలుసు కొని వాటిని అనుగుణంగా పంటల సాగు, ఎరువుల వినియోగం వాడకంపై అవగాహన వస్తుందన్నారు. మండల వ్యాప్తంగా 361 మట్టి నమూనాలు సేకరణ లక్ష్యం గా ఇవ్వడం జరిగిందని, ఒక్కో రైతు నుండి వివిధ ప్రదేశాల్లో మట్టి సేకరించి 500 గ్రాములు మట్టి పాలిథిన్ కవర్ లో నింపి పరీక్షా కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు. మట్టి నమూనా ఇచ్చే రైతులు రైతు సేవా కేంద్రంలో విఏఏ, వీహెచ్ఎ లను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వి. ఏ.ఏ నవీన్, రైతులు పాల్గొన్నారు.



# పురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానం వాయిదా

## - కౌన్సిల్ సభ్యులు గైర్హాజరు





హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ 1 జబీవుల్లా పదవీకాలం నాలుగు సంవత్సరాలు పూర్తవడంతో అవిశ్వాసం తీర్మానం కొరకు ఇటీవల అవిశ్వాస తీర్మానంపై సంతకాలతో కలెక్టర్కు కౌన్సిలర్లు నోటీసులు అందించారు. దీంతో సోమవారం ప్రొసిడింగ్ అధికారిగా పెనుకొండ ఆర్డిఓ ఆనంద కుమార్ పర్యవేక్షణ లో కౌన్సిల్ హాలు లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 11:30 అయినప్పటికీ సభ్యులు రాకపోవడం తో సమావేశాన్ని మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అయితే సభ్యులు 12 గంటలైనా రాకపోవడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీఉల్లా పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి కోరం లేకపోవడంతో వాయిదా వేశారు.తదుపరి సమావేశం పై కలెక్టర్ కు నివేదిక ఇస్తామని ఆయన ఆదేశాల అనుసారం మరోసారి సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రొసీడింగ్ అధికారి ఆనంద్ కుమార్ తెలిపారు. అయితే ఇటీవల మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టిడిపి కైవసం చేసుకుంది. హిందూపురం వైస్ చైర్మన్ విషయంలో కూడా కైవసం చేసుకునేందుకు టిడిపి గట్టి ప్రయత్నం చేస్తుంది. దీంతో అప్రమత్తమైన వైసీపీ నాయకులు వైస్ చైర్మన్ 1 జేబీ ఉల్లా సీటును జార విడవకుండా గట్టి ప్రయత్నం చేస్తుంది. ముందస్తు తమ సభ్యులను మొత్తం 16 మంది ని గోవా తరలించారు. హిందూపురం మున్సిపాలిటీలో 38 మంది కౌన్సిలర్లు, ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో కలిపి 40 ఉండగా టిడిపి బలం 22 మంది కౌన్సిలర్లు ,వైసీపీకి 16 మంది సభ్యుల బలం ఉంది. అవిశ్వాస తీర్మానం పై ఏర్పాటైన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరగాలంటే 27 మంది సభ్యుల కోరం తప్పనిసరి. అయితే టిడిపి బలం 22 మంది సభ్యులు రాకపోవడంతో సమావేశం వాయిదా పడింది.

# వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని సంతే బిదనూరు గ్రామంలో సోమవారం ఆశేష జన సందోహం నడుమ మేళ తాళాలతో శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేదమంత్రాల తో ఆంజనేయస్వామి స్వామి మూల విరాట్ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూల అలంకరణ గావించి వేద బ్రాహ్మణులు స్వాముల వారిని ఆలయం వద్ద నుండి రథోత్సవం వరకు ఊరేగింపు గా తీసుకొని వచ్చి రథోత్సవం పై అధిరోహించారు. అనంతరం ఆశేష జన సందోహం నడమ మేళ తాళాలతో జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామస్మరణం తో బ్రహ్మరథోత్సవాన్ని ప్రధాన వీధి గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తుల పాల్గొని స్వామి వారికి పూజలు గావించి బ్రహ్మరథోత్సవ వేడుకలు తిలకించి తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు దాతల సహకారంతో విరివిగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు తాగునీరు, పెసర బ్యాళ్లు, పానకం, మజ్జిగ, అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలితా రాము ,ఎంపీటీసీ శివకుమార్, మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, బాలాజీ, మాజీ ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ నవీన్ నిచ్చల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మ తల్లి జ్యోతుల మహోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం బాపూజీ నగర్ నందు వెలసివున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నందు జాతర మహోత్సవ కార్యక్రమం దీపోత్సవం కార్యక్రమం వైభవంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తరాలు పూర్వీకుల కాలం నుండి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు అర్చనలు హోమాలు నిర్వహించిన అనంతరం బాపూజీ నగర్ మహిళలచే దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. మహిళలు నులుగు పిండితో చేసిన జ్యోతులను తలపై పెట్టుకుని వివిధ వీధులు నుండి ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. మహా మంగళారతి అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు, రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, దుర్గా మంజుల, అంజలి రెడ్డి, టిడిపి నాయకులు సుమో శీన, జిల్లా లీగల్ అధ్యక్షులు శివ శంకర్, నాయకులు దుర్గా నవీన్ ప్రవీణ్, భార్గవ్, అమీన్ ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, అంజి నాగరాజు, శ్రీనివాసులు, మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# కల్లితాండ గ్రామానికి జగన్ నేడు రాక



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : జమ్మూకాశ్మీర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదు లతో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన గోరంట్ల మండ లం కళ్ళి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మురళీ నాయక్ అమరవీరుడైన విషయం తెలిసినదే. అతని చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి అండగా నిలిచేందుకు వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించనున్నారు, అందుకోసం మంగళవారం ఉదయం 09:30 నిమిషాలకు, పాలసముద్రం క్రాస్ వద్దకు సోమందేపల్లి పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, వైసిపి కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జడ్పిటిసి డీసీ అశోక్ కుమార్, మండల కన్వీనర్ బి గజేంద్ర, పట్టణ ఉపాధ్యక్షుడు మాధన మంజునాథ్ పిలుపునిచ్చారు.

# పిటీషన్లకు చట్టపరిధిలో న్యాయం చేయాలి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతాం...

# ప్రజల పక్షాన నిలుస్తాం..

## - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ ప్రజల పక్షాన నిలుస్తామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు.గతంలో వైసీపీ పాలనలో ప్రతి నెలా ఎదో ఒక సంక్షేమ పథకం నిధులు లబ్ధిదారుల అకౌంట్ లలో జమ అయ్యేవన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పథకం కూడా అమలు కాకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వీటి ప్రభావంతో వ్యాపారులు లేక వ్యాపారులు నష్ట పోతున్నారన్నారు.ప్రజల తరపున కుటమి ప్రభుత్వాన్ని సోషల్ మీడియాలో వైసీపీ నేతలు ప్రశ్నిస్తుంటే పోలీసులు అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు మాజీ మంత్రి మహిళ అయిన విడుదల రజినీ పట్ల అక్కడి సీఐ సుబ్బారాయుడు వ్యవహరించిన తీరుపై సీఎం, హోంమంత్రి, డీజీపీ లు గమనించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా కొందరు పోలీసులు నేతల చెప్పుచేతల్లో ఉంటూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయని ఇప్పటికైనా పోలీసులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సమావేశంలో మాజీ వక్స్ బోర్డ్ చైర్మన్ కగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్ కమల్ భూషణ్, వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ళపల్లిలో శ్రీ భూదలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పరిధిలోని వెంకటరమణ పల్లి పంచాయతీ పెరుమాళ్ళపల్లి గ్రామంలో వెలసిన శ్రీ భూదలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం రెండు రోజులు పాటు భూదలింగేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు గుడి కట్టు కురుబలు గ్రామస్తులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు సోమవారం ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బూధ లింగేశ్వర స్వామి గుడి కట్టు కులస్తులైన కురుబలకు ఆలయ అర్చకులు బూచేపల్లి సుధాకర్ స్వామి స్వామివారిని అలంకరించి, ఉదయం శ్రీ మహా గణపతి, శ్రీ పార్వతీ సమేత బూధ లింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, నిర్వహించిన తదనంతరం తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం పెరుమాళ్ళపల్లి గ్రాము కురుబు సోదరీమణులు శ్రీ బూద నింగేశ్వర స్వామి వారికి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ జ్యోతుల మహోత్సవానికి స్వామివారి గ్రామోత్సవానికి కర్ణాటక ప్రాంతం నుండి ప్రత్యేకంగా పిలిపించుకున్న వీరభద్ర వేషధారణ గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం గౌరవయ్యలకు పాలు పోసే కార్యక్రమం కనులువిందుగా కొలహలంగా నిర్వహించారు. రాత్రి శ్రీ బూద లింగశ్వర స్వామి గ్రామోత్సవం (మెరిమిని కార్యక్రమం) నిర్వహించారు. అనంతరం పెరుమాళ్ళపల్లి శ్రీ పరమేశ్వరి నాట్యమండలి వారిచే ఆణిముత్యాలలో భాగంగా 'నవరత్నాలు' పౌరాణిక నాటకం ప్రదర్శించారు. పౌరాణిక నాటకానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రెండవరోజు మంగళవారం కార్యక్రమంలో భాగంగా తెల్లవారు జామునే గ్రామ ఊరి వాకిలిలో పొట్టేలను బలి ఇచ్చి స్వామి వారికీ శాంతి కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం విందు భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు రోజుల పాటు జాతర మహోత్సవం విజయవంతం చేసినందుకు ఆలయ ట్రస్ట్ సభ్యులకు సహకరించిన గ్రామ పెద్ద ప్రజలకు బూద లింగేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు పై చర్యలు తీసుకోవాలని మండల స్థానిక సిపిఐ నాయకులు గ్రీవెన్స్ ఉప తహసిల్దార్ కు వినతి అందచేశారు. గత మూడు సంవత్సరాల కిందట సర్వేనెంబర్ 700 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సత్యసాయి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగిందని, దాదాపు 150మంది ఇల్లు లేని నిరుపేదలు సిమెంట్ ఇటుకలు రేకులు షెడ్లు నిర్మించుకొని ఉన్న తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎటువంటి నోటీసు ఇవ్వకుండా గత ఎమ్మార్వో అంజనాదేవి సమక్షంలో ఇండ్లు కూల్చి వేయడం జరిగిందని తెలియజేశారు. ఈ స్థలము కోర్టులో ఉందని తెలియజేసిన పట్టించుకోకుండా ఇండ్లను కూల్చివేశారని తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద 30గంటల దీక్ష కూడా చేపట్టడం జరిగిందని స్పందించిన తహసిల్దార్ మీకు తొలగించిన చోటే రెండు సెట్ల స్థలము పట్టాలిచ్చి పక్క ఇల్లు కట్టిస్తామని అప్పటి తహసిల్దార్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదే తరుణంలో నిరాశ్రయులైన ఇల్లు లేని నిరుపేదలందరూ హైకోర్టులో స్టేటస్ ఆర్డర్ తెచ్చుకోవడం జరిగిందన్నారు. అలాగే గుడిసెలు వేసుకోవడం జరిగిందని అదేవిధంగా మండల మేజర్ పంచాయతీకి సంబంధించిన ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి అతని సంబంధం లేకపోయినా కనీసం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సొంత నిర్ణయంతో అక్కడ నిర్మించుకున్న గుడిసెలు సిమెంట్ ఇటుకలు వారి పంచాయతీ నౌకారుల చేత ట్రాక్టర్లలో తరలించి సొమ్ము చేసుకోవడం జరిగిందన్నారు. తమకు న్యాయం చేయాలని సిపిఐ నాయకులు బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలస్వామి, రాజగోపాల్, చాంద్బాషా, నారాయణస్వామి, గంగరాజు, మహిళా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంజనమ్మ, ఇళ్ల స్థలాల భూసాధన కమిటీ అధ్యక్షురాలు నూర్జహాన్, రంగస్వామి, రామాంజనమ్మ, లక్ష్మీ దేవమ్మ ,లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమయ్య జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణం ముందు గల శ్రీ అన్నమయ్య విగ్రహం వద్ద అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆధ్వర్యంలో ఘనంగా అన్నమయ్య జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం విగ్రహానికి వివిధ అభిషేకాలు, అర్చనలు, పూజలు అర్చకులు కొనేరా ఆచార్యులు నిర్వహించారు. అనంతరం అన్నమయ్య విగ్రహాన్ని వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పి పుల్లయ్య మాట్లాడుతూ హరి యువతార అతడు అన్నమయ్య అని తెలిపారు. భక్తి కవిత్వాన్ని సమాజ అభ్యుదయాన్ని సమన్వయపరిచిన సంకీర్తనాచార్యుడు తాళ్లపాక అన్నమయ్య అని, ఈ అనుభవ సముద్రుడికి కీర్తనలు, శ్రీ వెంకటేశ్వర ముద్రాంగితాలు అని, తెలుగు తీయదనానికి, భక్తి పరిమళానికి మని తోరణాలు అని తెలిపారు. సహజ సుందరమైన జాతీయాలతో సంకీర్తనలను సుసంపన్నం చేసిన సరస్వతీ పుత్రుడు అన్నమాచార్యుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య సేవా మండలి కమిటీ సభ్యులు, భక్తాదులు పాల్గొన్నారు.

## అనురాగమూర్తి సేవకు స్ఫూర్తి నర్సులే

- ఇంచార్జ్ సూపర్డెంట్ హరి శ్రీనివాసులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనురాగమూర్తి సేవకు స్ఫూర్తి నర్సులేనని ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జ్ సూపరింటెంట్ హరి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్స్ దే సందర్భంగా కేక్ కట్ చేసి, ఆసుపత్రిలోని నర్సులు అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హరి శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు రోగులకు సేవలు చేయడంలో వారి ఆరోగ్యమును పదిలంగా కాపాడుటంలో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారని తెలిపారు. సెలవులు లేకుండా తీవ్రమైన ఒత్తిడి ఉన్నా కూడా, నర్సుల సేవలు మరువరానివని తెలిపారు. పని భారం పెరిగినా కూడా తమ విధులలో భాగంగా తమ వృత్తిని సేవా భావంతో నిర్వర్తించడం దైవ సేవతో సమానమని తెలిపారు. ఆసుపత్రికి వెళ్ళగానే అమ్మలాంటి ఓ ఆత్మీయ పలకరింపు కేవలం నర్సులకే దక్కుతుందని తెలిపారు రు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఓ స్నేహితురాలుగా, కష్టములో భాగస్వామ్యగా మారే సోదరి, వైద్యులకు పిలిచి సేవలందించేందుకు సహకరించే వారు నర్సులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్స్ సూపరింటెంట్ రమాదేవి, హెడ్ నర్స్ లత, సిబ్బంది సునీత, ప్రవల్లిక, హరిత, రాధా, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## జగన్ మోహనరెడ్డి పర్యటనకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై సీ పి రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహనరెడ్డి పర్యటనకు పెద్ద ఎత్తున తరలిరావాలని అని వైకాపా నేత చరణ్ రెడ్డి కోరారు. ఇండియా పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో గోరంట్ల మండల పరిధిలో ని కల్లి తండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ పోరాడుతు వీర మరణం చెందడం జరిగింది. వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిదానికి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచేస్తున్న సందర్భంగా గోరంట్ల మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని అయన పిలుపునివ్వడం జరిగింది.

## పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** కాంట్రాక్టు అవర్స్ హౌసింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ మండల కో కన్వీనర్ జేవీరమణ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల కోసం ఈనెల 20న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటీసును సోమవారం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్కు సీఐటీయూ నాయకులతో కలిసి పారిశుధ్యకార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీరమణ పారిశుధ్యకార్మికసంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు, ముకుంద, మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తూ కార్మిక చట్టాలను కుదిస్తోందన్నారు. ముఖ్యంగా నాలుగు లేబర్కోడ్ రద్దుచేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లతో సిఐటియు, ఇతర ప్రజా సంఘాలతో ఈ నెల 20 వ తేదీన దేశవ్యాప్త సమ్మెను కొనసాగిస్తామని, అదేవిధంగా మునిసిపల్ పరిశుద్ధ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులపాటు సమ్మె చేస్తామని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్. ఆదినారాయణ, పారిశుద్ధ కార్మికుల సంఘం నాయకులు ప్రసాద్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## ఉర్దూ డిఐ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

- రూట డిమాండ్




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 11జిల్లాలలో ఖాళీగా ఉన్న ఉర్దూ డీఐ (డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, ఉర్దూ రేంజ్ ) పోస్టులు అర్హులైన వారితో భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ ముష్తాక్ సంయుక్త ప్రకటనలో కోరారు. ఉర్దూ పాఠశాలల పర్యవేక్షణకు, విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉర్దూ ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉర్దూ డిఐ లు ఎంతో దోహద పడతారని, ఉర్దూ డిఐ లు లేని కారణంగా దశాబ్ద కాలంగా ఉర్దూ పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో నష్టపోయాయరని ఉర్దూ డిఐ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయ వేడుకలు

దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురుస్వామి విజయ్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కేశవ నగర్లో నూతనంగా నిర్మాణం అయిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు ఈ నెల 10వ తేదీన నుండి 14వ తేదీ వరకు ఘనంగా దాతలు, అయ్యప్ప భక్తాదులు, పట్టణ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహకులు గురుస్వామి విజయ్ కుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు శనివారం మహాగణపతి పూజ, యాగ సంకల్పం, రక్షాబంధనం, వాస్తు హోమం, సూత్ర వేష్టణం, అఖండ దీపా స్థాపన అంకురార్పణముతో ప్రారంభం కావడం జరిగింది. తదుపరి మూడవరోజు మహాగణపతి, ఏకాదశ రుద్ర, నవమాన అవాహిత దేవత హోమాలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ గురు స్వామి విజయకుమార్, అర్చకులు వారి శిష్య బృందం నిర్వహించారు. తదుపరి శివ సహస్రనామ, విష్ణు సహస్రనామ, పుష్పాదివాసము పూర్ణాహుతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తాదులు అయ్యప్ప స్వామి అలపించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలను తిలకించడానికి వందలాదిమంది అయ్యప్ప మాల ధారణ భక్తాదులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితులుగా ఉన్న సర్పంచ్, ఉప సర్పంచ్‌లను బర్తరఫ్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితులుగా ఉన్న చియ్యేడు గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బి. చెన్నయ్య లను బర్తరఫ్ చేసి అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలని జిల్లా దళిత సంఘాల నాయకులు సోమవారం గార్లదిన్నెలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో సర్పంచ్ టి. గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బి. చెన్నయ్య లు గత కొన్ని సంవత్సరాలు గా గ్రామం లోని దళితులను వివక్షతకు గురిచేస్తూ, వారి జీవనోపాధికి అడ్డంకులు సృష్టిస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని వివరించారు. చియ్యేడు గ్రామంలో దాదాపుగా 7 దళిత కుటుంబాలను ఇబ్బంది పెట్టి, బూడిద చిన్న ఎల్లప్ప, అతని భార్య కదిరమ్మ ల మరణానికి కూడా సర్పంచ్, ఉప సర్పంచ్ కారణమయ్యారని, దీనిపై జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన డిఎస్పీని విచారణ కు ఆదేశించగా.. ఇంతవరకు బాధ్యత కుటుంబాలను విచారణ అధికారి కలవలేదని కలెక్టర్ కు వివరించారు.ఈ ఏడాది మార్చి 29న చియ్యేడు గ్రామం లో దళిత రైతు బూడిద నాగేంద్ర కు చెందిన మామిడి తోటకు నిప్పు పెట్టారని, స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా, పోలీసులు సాక్ష్యాధారాలు పరిశీలించి సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నయ్య , ఎం. నాగరాజు పై కేసు కూడా నమోదు చేశారన్నారు. ఈ అట్రాసిటీ కేసులో ముద్దాయిలు గా ఉన్న సర్పంచ్, ఉప సర్పంచులు పదవులలో కొనసాగే అర్హత కోల్పోవడం జరిగిందని, వీరిని పదవులు నుండి బర్తరఫ్ చేసి, వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ పంపించాలని కలెక్టర్ ని కోరారు.

## 15వ రోజుకు చేరిన సిహెచ్‌ఒల శాంతియుత ధర్నా

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత ధర్నా సోమవారం నాటికి 15వ కు చేరుకుంది. ఎర్రటి ఎండని సైతం లెక్కచేయక ప్రతిరోజు జిల్లా నలుమూలల నుండి వచ్చిన సిహెచ్వోలు శ్రీ సత్య సాయి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందర ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు శాంతియుత ధర్నా నిర్వహిస్తున్నారు. జిల్లా అధికారులకు మంత్రులకు, కలెక్టర్కు, డి ఎం అండ్ హెచ్ ఓ లకు, ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేదనివారు తెలిపారు. గోరంట్ల మండల పర్యటనకు ఆదివారం వచ్చిన మంత్రి లోకేష్ కు పుట్టపర్తి విమానాశ్రయంలో తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేస్తే సానుకూలంగా స్పందించి వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపి 24 గంటలు గడిచిన నేటికీ ఎలాంటి సమాచారం లేదని వారు వాపోయారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 379 మందిలో కేవలం 30 మంది పురుషులు తప్ప మిగిలిన వారంతా మహిళలేనని మహిళలు రోడ్డు మీదకు వచ్చి 15 రోజులు గడుస్తున్న ప్రజాప్రతినిధులు ,అధికారులు కానీ స్పందించి పోవడం పట్ల వారు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నట్లు తెలిపారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో, సమ్మె ను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంసీఏ జిల్లా అధ్యక్షులు కార్తీక్ జిల్లా సెక్రెటరీ నందీశ్వర నాయుడు, చందన ,వేణుగోపాల్, పాల్గొన్నారు.

## ఘనంగా నర్సుల దినోత్సవం

### – కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నర్సులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం అత్యంత ఘనంగా సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఫ్లొరెన్స్ నైటింగేల్ లాంటి ఎందరో మహనీయుల సేవల కారణంగా నేడు నర్సులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి నేతృత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవల ద్వారా అనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. సేవ చేయడం ఎంతో పుణ్యకార్యంగా భావించి ప్రతి ఒక్కరికి తమ వంతు బాధ్యతగా సేవలను చేరువ చేసేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. నేటి సమాజంలో సేవల ద్వారానే గుర్తింపు లభిస్తుంది అన్నారు. సేవలకు గుర్తింపుగా సమాజంలో తమకు ఎంతో ఉన్నత స్థాయి లభించిందని స్పష్టం చేశారు. రానున్న కాలంలో మరింత సేవలను మెరుగుపరచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చాముండేశ్వరి, పద్మ పాల్గొన్నారు



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఈనెల 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా సిఐటియు కార్యాలయంలో జెడ్పి శ్రీనివాసులు అధ్యక్షత న నిర్వహించిన సదస్సుకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మికవ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందనారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్ల పరిష్కారానికై మే 20న సమ్మె చేయాలని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు



పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ ,ఆఫీసు బేరర్స్ జి ఎల్ నరసింహులు, లక్ష్మీనారాయణ, దిల్షాద్, శ్రీదేవి, సౌభాగ్య, సాంబశివ తో పాటు జిల్లా నాయకులు ఆంజనేయులు, ఓబిరెడ్డి, జయ చంద్ర, పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అక్షరాభ్యాసం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయం లో జూన్ 6న అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ అనంత చారి,ఎంపిడివో రాబర్ట్ విల్సన్, సొసైటీ బ్యాంక్ మేనేజర్ వెంకటాచలం సమక్షంలో కరపత్రాలను ఆవిష్కరింప చేశారు. అధికారులు మాట్లాడుతూ జూన్ 6 న శుక్రవారం అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో విద్యా గణపతి సన్నిధిలో కదిరి పట్టణానికి చెందిన జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోదూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వ హించే అక్షరాభ్యాసం కార్యక్రమంలో 3 సం" పైబడిన 6 సంవత్సరాల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు మాట్లాడుతూ తృతీయ అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా ఆలయంలో తల్లిదండ్రులతో పాల్గొనే చిన్నారులకు ఫౌండేషన్ చైర్మన్ కోదూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచితంగా పలక, బలపం అందిస్తారని, పూజా కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలు, అన్నప్రాసన సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎస్ ఐ వెంకట రాముడు, మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ ఇంచార్జ్ సూపర్వైజర్ సత్యవతి,విఆర్ఓలు బాలప్ప,దాదాపీరా, ఆలయ సేవకులు బ్యాంకు శీను,శేషు, విశ్వనాథ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీరుల త్యాగాలతోనే దేశం సుభిక్షం

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి

అనంతపురం క్రైం మేజర్ న్యూస్ : వీరుల త్యాగాలతోనే దేశం సుభిక్షంగా ఉందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. సోమవారం వీర జవాన్ మురళి నాయక్ మృతికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సుశ్రుత హాల్లో ప్రత్యేకంగా మురళి నాయక్ తో పాటు ప్రస్తుతం భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన వీర జవానులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మౌనం పాటించారు. వారి చిత్రపటా లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరం ద్వారా అందిన రక్తాన్ని అవసరమైన వారికి అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటడెంట్ నాగమణి, ఆయా విభాగాలకు చెందిన వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### – కాలి పోయిన వస్తువులు, దుస్తులు



తనకల్లు, మేజర్ న్యూస్:మండలంలోని టి. సదుం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పఠాన్ బషీర్ కు చెందిన ఇల్లు దగ్ధం కావడం తో లక్షా యాభై వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్, టీవీ, మిక్సీ, నిత్యా వసర వస్తువులు, దుస్తుల తో సహా మొత్తం కాలి పోయినట్లు బాధితుడు తెలిపాడు. తన భార్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో కుటుంబం మొత్తం తిరుపతికి వెళ్ళామని ఈ సమయంలో ఇలా జరిగిందని బాధితుడు తెలిపాడు. గ్రామస్తులు విద్యుత్ నిలిపివే యించి మంటలను ఆర్పివేశారు. అనంతరం తహసీల్దార్ కు ఫిర్యాదు చేయగా వీఆర్వో అంజనప్ప, విఆర్ఎ సుదర్శనరెడ్డి లు సంఘటన స్థలాన్ని పరిశీలించి తహసీల్దార్ కు నివేదిక ఇచ్చారు. ఉన్నతాధికారులకు ఈ నివేదిక పంపనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. పూర్తిగా అన్ని విధాల నష్టపోయిన తనను , తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు బషీర్ కోరారు.

## ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ, ఉర్దూ కళాశాలలను ఏర్పాటు చేయాలి

### – విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్

హిందూపురం మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉర్దూ జూనియర్ ,డిగ్రీ కళాశాలల ను ఏర్పాటు చేయాలని స్థానిక పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో ఐఎస్ఎఫ్, పిడిఎస్యు విద్యార్థి సంఘాల నాయకులు సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహ మూర్తి మాట్లాడుతూ విద్యను అభ్యసించడానికి చాలామంది విద్యార్థులు పట్టణం లోకి వస్తున్నారు వీరికి అనుగుణంగా ప్రభుత్వ కళాశాలలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలి అదేవిధంగా మైనారిటీ విద్యార్థులకు హిందూపురం నియోజకవర్గంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల మైనారిటీ విద్యార్థులు చదువును కొనసాగించలేక మధ్యలోనే విద్యను మానేసే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ ఉర్దూ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు పట్టణ నాయకులు రాజా ,అఫ్రిద్, విన్నీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు అభి తదితరులు పాల్గొన్నారు.





## మర్తాడు గ్రామంలో చెరువులకు నీరు అందించాలి

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ... మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు నీరు అందించాలని, రైతులుకు సకాలంలో నీరు అందిస్తే పంటలు పండుతాయని, అలాగే మర్తాడు క్రాస్ నుండి కోటంక గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, చీనీ ప్రాసెసింగ్ యూనిట్ను ప్రారంభించాలని కలెక్టర్ను తెలియజేశారు. అలాగే సమస్యలు తెలియజేయడానికి వచ్చిన ప్రజలకు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, మండల కన్వీనర్ పాండు, మాజీ మండల కన్వీనర్ గోరుకటి వెంకటేష్, గోసల సుబ్బయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు

## మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ :ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ, పరీక్షల కోసం టెట్, (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షల తర్వాత అర్హత సాధించిన జిల్లా వాసులకు ఆన్లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. బిసి,ఈ బిసి లకు చెందిన అభ్యర్థుల నుంచి మెగా డీఎస్సీ ఆన్లైన్ ఉచిత శిక్షణ కొరకు పరీక్షల్లో అర్హత సాధించిన మార్కుల పత్రం, నేటివిటీ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు, రెండు ఫోటోలు జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి వారి కార్యాలయంలో దరఖాస్తు లు అందజేయాలని, ఈ నెల 15 వ ఆఖరి రోజు ఆ శాఖ అధికారిని ఎస్. నిర్మల జ్యోతి ప్రకటన ద్వారా తెలియజేశారు. కార్యాలయం వద్ద దరఖాస్తు పత్రాల ను ఈ కార్యాలయం నుండి పొందవచ్చు నని మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో గాని ఫోన్ నెంబర్ 939 2141545 ను సంప్రదించాలని కోరారు.

## అన్నె ఫెర్రర్ కాలనీలో ఇళ్ల పట్టాలపై విచారణ జరిపించండి

**- జిల్లా కలెక్టర్ కు ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప విజ్ఞప్తి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కురుకుంట గ్రామపంచాయతీ పరిధిలోని అన్నే ఫెర్రర్ కాలనీలో ఇళ్ల పట్టాలపై విచారణ జరిపించాలని సోమవారం గార్లదిన్నె మండలంలో జరిగిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు కదిరప్ప మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో 2013 సంవత్సరంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అనంతపురం రూరల్ కురుగుంట గ్రామపంచాయతీ పరిధిలో లోని సర్వే నంబర్ 89 లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలనీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆ తర్వాత 2018లో కాలనీలో అప్పటి రెవెన్యూ అధికారులు విచారణ జరిపి నివాసం ఉన్న వారికి మాత్రమే ఇళ్ల పట్టాలు మంజూరు చేశారన్నారు. ఇందులో నాకు ఇంటి స్థలం నెంబర్ 98, మా కుటుంబం చెందిన జయమ్మ కు ప్లాట్ 358 కేటాయించారని, అయితే కొంతమంది దౌర్జన్యపరులు మాకు ఇచ్చిన స్థలాలను కబ్జా చేసుకుని మా స్థలాలను లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని కలెక్టర్ కు వివరించారు. మా స్థలాల దగ్గరికి పోతే మా పైనే దౌర్జన్యం చేయడానికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నే ఫెర్రర్ కాలనీలో నివాసం ఉంటున్న వారిలో ఎవరెవరికి ఇళ్ల పట్టాలు ఉన్నాయి..... ఎవరికి లేవు... దౌర్జన్యం చేస్తున్నది ఎవరు.... అనే వాటిపై పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలని బండారు కదిరప్ప జిల్లా కలెక్టర్ ను కోరారు.

## హజ్ యాత్ర పవిత్రమైనది : మౌలానా అబ్దుల్లా



అనంతపురం క్రైం మేజర్ న్యూస్ : హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనదని మౌలానా అబ్దుల్లా పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని గుల్జార్ పేట్ లో ఉన్న ఆయిషా మసీదులో జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న వారిని మసీదు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించారు. హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనదని హజ్ యాత్రలో పాల్గొనడం చాలా పెద్ద పుణ్యకార్యమని వారు కొనియాడారు. నేడు పెద్ద ఎత్తున హజ్ యాత్రకు వెళు తున్న వారికి ప్రత్యేకంగా దువా ను ఆచరించారు. అల్లా కృప కటాక్షంతో హజ్ యాత్రకు వెళ్లేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుల్జర్పేట ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటిని పరిరక్షించండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో సోమవారం సేవ్ ఆర్ డి టి జేఏసీ ర్యాలీని పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు నిర్వహించారు.. తొలుతగా వారు డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని చేపట్టారు. అర్డీటి నీ పరిరక్షించలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ర్యాలీ గా వెళ్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి అర్డీటీ కి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ శివరామ కృష్ణా మాట్లాడుతూ, కులాలకు అతీతంగా బడుగు జీవుల బతుకు కోసం గత ముప్పై ఐదు సంవత్సరాలుగా పోరాడుతున్న అర్డీటి సంస్థ ఉనికే ప్రశ్నార్థకం అవుతున్న సంక్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరూ ఆర్ డిటికీ అండగా నిలవాలన్నారు. అనంతరం ఈ సందర్భంగా డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం అర్ హనుమంతు మాట్లాడుతూ, లక్షలాది కుటుంబాలకు శాశ్వత గృహాలు నిర్మించి, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించిన ఏకైక సంస్థ ఆర్ డి టి సంస్థ అన్నారు. సమాజంలో అన్ని వర్గాల పేద ప్రజలను ఆదుకొని, వారి పిల్లలకు ఉచితంగా విద్య, వైద్యం, క్రీడలను అందించి నిత్యం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధినేత దివంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆదేవిధంగా ఆర్డిటి సేవలను కొనసాగిస్తున్న మంచు ఫెర్రర్ సమాజంలోని ప్రతి ఒక్కరు అండగా నిలుస్తుండడం గర్వించదగ్గ విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంతటి ఘనకీర్తి గల సంస్థకు నిధులను నిలిపివేయడం దారుణమన్నారు. విదేశీ నిధులు నిలపడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆశించిన ప్రగతి సాధించదని దేశంలో ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా కలిసి ఉంటేనే దేశం శాంతియుతంగా ఉంటుంద న్నారు అందుకే చేయి చేయి కలిపి ఆర్డిటి నీ రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా విద్య, వైద్యం, మహిళా సాధికారికత, పొదుపు సంఘాలు, వికలాంగుల సంక్షేమం, గ్రామీణ కి క్రీడాకారులకు అధునాతన శిక్షణ, గూడు లేని నిరుపేదలకు గృహ కల్పన, ఇటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ పేదల జీవితాలు వెలుగు నింపుతున్న ఆర్డిటి సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో పేదల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఆర్ డి టి సంస్థ కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు అనేక ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు, ఓసి లో కూడా నిరుపేదలైన వారికి నిస్వార్థ సేవలు చేస్తున్న ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను ని పునరుద్ధరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బిసివి నాయకులు, పిడిఎస్యు నాయకులు, సిపిఐ నాయకులు,, సిపిఎం నాయకులు, ఏపీ ఎమ్మార్పీ నాయకులు, ఎస్ఎఫ్ఐ, డిహెచ్పిఎస్, కెవిపిఎస్ నాయకులు అదేవిధంగా ముస్లిం ఐక్యవేదిక నాయకులు నారాయనప్ప, కెన్నప్ప, ఎం శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామాంజి,సి పి ఎం నాయకుడు రామాంజప్ప,పి డి ఎస్ యు నాయకుడు ఉమేష్ నాయక్,ముస్లిం ఐక్య వేదిక నాయకుడు వసీం బేగ్, జెబి ఉల్లా,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు యన్ఎస్పిఆర్ విద్యార్థిని ఎంపిక

**- విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది**



హిందూపురం మేజర్ న్యూస్:స్థానిక పట్టణంలోని ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న ఏ.మదీహ అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి తెలిపారు.కర్ణాటక లోని మంగళూరు లో వెలసిన యెనపోయా విశ్వవిద్యాలయం లో ఈ నెల 15,16 వ తేదీలలో ఐకాన్ యూత్-2025 పేరు తో రెండు రోజులు పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సు కి ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. జేఎన్టీయూ, ఎస్కే యూనివర్సిటీ ల నుండి ఆంధ్రప్రదేశ్ టీమ్ గా ఎంపికైన నలుగురు విద్యార్థులలో, తమ కళాశాల విద్యార్థి చోటు సంపాదించడం గర్వకారణమన్నారు. భారత ప్రభుత్వ యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జరుగుతున్న ఈ అంతర్జాతీయ వేదికలో ఆధునిక యుగంలో ప్రజారోగ్య ప్రాముఖ్యత పై చైతన్యం కల్పించడంలో యువత పాత్ర అనే అంశంపై తమ విద్యార్థి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా పోస్టర్ ప్రజెంటేషన్ రూపంలో ప్రసంగించనున్నదని పేర్కొన్నారు. భవిష్యత్ భారతావనికి యువత ముందున్న సవాళ్లు అనే థీమ్ తో జరగనున్న ఈ అంతర్జాతీయ కార్యక్రమానికి అనంతపూర్ లోని ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఎంపికై, ఆంధ్రప్రదేశ్ టీమ్ తరపున పాల్గొంటున్నదని తెలియజేశారు. పట్టణంలోని చైతన్య నగర్ లో నివాసముంటున్న జాకీర్ భాష, మూభాషిర దంపతుల కుమార్తె మదీహ, ఇదివరకే కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నుండి రెండుసార్లు జిల్లా స్థాయి వకృత్వ పోటీల్లో ప్రథమ స్థానంలో విజేతగా నిలిచి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ నుండి ప్రశంసలందుకుందన్నారు. అంతర్జాతీయ సెమినార్ కి ఎంపికైన విద్యార్థినిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ యం. నరసింహులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, సహచర విద్యార్థులు అభినందించారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలి..

**మానవహక్కుల వేదిక ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని యునైటెడ్ జేసీసీ, మానవ హక్కుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న ఈద్గా మసీదు ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ముస్లింలపై బలవంతంగా రుద్దేందుకు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పు పట్టారు. మానవ హక్కుల వేదిక వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగా విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి ముస్లింలు తీవ్రంగా నష్టపోతారని వారు తమ ఆస్తులపై పూర్తిగా హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని దీనిని కూటమి ప్రభుత్వం బలవంతంగా రుద్దేందుకు వ్యవహరిస్తున్న తీరును వారు తప్పు పట్టారు. ప్రతి ఒక్కరూ దీనిని సమర్థంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాక్కు బోర్డు సవరణ చట్టానికి సంబంధించిన పోస్టర్ల ను చేతిలో పట్టి వారు నిరసనను వ్యక్తం చేశారు. . వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా మానవతా వాదులు ప్రజాస్వామ్య వాదులు పెద్ద ఎత్తున ఏకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేసీసీ నాయకులు జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, నదీమ్ అహమ్మద్, కాగజ్ ఘర్ రిజ్వాన్, దాదా గాంధీ, గోల్డ్ భాష, ఖాజా హుస్సేన్, జాకీర్, అజీజ్, కొర్రపాడు హుస్సేన్ పీరా, ఏకెఎస్ ఫయాజ్, వలి, ఐఎంఎం భాష, సైపుల్ల బేగ్, జావీద్, కార్పొరేటర్ కమల్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.



## 100కేవీ కెపాసిటీ నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో ముద్దిరెడ్డి పల్లి, దండు రోడ్ లోనీ విజయనగర కాలనీ నందు క్రొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దండు రోడ్ ఏరియా ప్రజలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లేక వారు ఇబ్బంది పడుతుండటంతో, దండు రోడ్ ని సందర్శించి, వారు పడుతున్న ఇబ్బందిని తెలుసుకొని వారికి వెంటనే 100కేవీ కెపాసిటీ గల క్రొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మద్దన జయరాములు, వార్డు ఇంచార్జీ చంద్ర, టీడీపీ నాయకులు ఉప్పర మూర్తి, రామాంజి, రామకృష్ణ, శంకర, సూరి, దుర్గా నవీన్, నాగేంద్ర, హరీష్ కుమార్ ఎలక్ట్రికల్ ఏఈ లక్ష్మీకాంత్, కాంట్రాక్టర్ అశ్వర్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి క్యాన్సర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : కంటి క్యాన్సర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో ప్రపంచ కంటి క్యాన్సర్ అవగాహన వారోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ ప్రపంచ కంటి క్యాన్సర్ అవగాహన వారోత్సవాలు మే 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. సాధారణంగా పుట్టిన బిడ్డనుండి రెండేళ్ల వయసు లోపల ఈ క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు. క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించాలని తెలిపారు. తల్లిదండ్రుల నుండి వచ్చే జీన్స్ మార్పుల వలన ఈ క్యాన్సర్ వస్తుంది అని తెలిపారు. ఈ వ్యాధి కంటి యొక్క నల్ల గుడ్డులోని కంటిపాపలో తెల్లటి చుక్కగా కనిపిస్తుందని తర్వాత కంటిలోని మిగతా భాగాలకు వ్యాపించును అని తెలిపారు. కాబట్టి తల్లులు పిల్లల పట్ల ప్రతి విషయంలోనూ గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ క్యాన్సర్ ను మందుల ద్వారా, లేజర్ చికిత్స ద్వారా, రేడియేషన్ చికిత్స ద్వారా నయం చేసే అవకాశం ఉందని తెలిపారు. భయంకరమైన ఈ క్యాన్సర్ వ్యాధి స్వభావికంగా దానికదే కరిగిపోయే అవకాశం ఉందని, కాకపోతే ఆ అవకాశం కోసం ఎదురు చూడటం ఏమాత్రం సమంజసం కాదు అని తెలిపారు. అందుకే పెద్దలు సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని తెలపడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ గ్రూపును ఏర్పాటు చేయాలి

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి గ్రూపు లేక పోవడంతో మండలంలోని పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ప్రభుత్వ కళాశాలలో సీఈసీ గ్రూపును ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కార్యాలయ అధికారులకు పిడిఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం వినతిపత్రం అందజేశారు. సిఇసి గ్రూపు లేకపోవడంతో పేద విద్యార్థులు హిందూపురంలో ప్రైవేట్ కళాశాలకు వెళ్తున్నారు. అక్కడ ఫీజుల భారాలు భరించలేక సగంలోనే చదువు మానేసిన పరిస్థితి నెలకొంది. ఈ సంవత్సరం నుంచైనా సీఈసీ గ్రూపు ఏర్పా టు చేసి పేద విద్యార్థు లకు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘ నాయకులు కోరారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరా టాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ మండల నాయకులు ఆఫ్రిద్ నరసింహ మూర్తి, మునీర్ పాల్గొన్నారు.




## టెండర్లు మరిఒక్కరికి అవకాశం కల్పించండి – బిజెపి నాయకులు

తాడిపత్రి మేజర్ న్యూస్: టెండర్ల ప్రక్రియ మరొకరికి అవకాశం కల్పించాలని సోమవారం గ్రీవెన్స్ లోజిల్లా కలెక్టర్ దృష్టికి బిజెపి నాయకులు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలకు సంబంధించి 2025 26 విద్యాసంస్థలను సంబంధించి వసతి గృహమునకు వివిధ రకాల ఆకుకూరలు, గుడ్లు,పాలు,చికెను, పండ్లు వస్తువులు సరఫరా చేయుటకు టెండర్ల ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు. అయితే గత 15 సంవత్సరాల నుండి అనుభవం ఉన్నవారికె టెండర్లలో పాల్గొనుటకు అవకాశం ఇవ్వడం వల్ల కొద్దిమంది మాత్రమే పాల్గొనే అవకాశం రావడం తిరిగి వారికే టెండర్లు దక్కించుకోవడం జరుగుతున్నది తెలిపారు. అలాగే దీనివలన మాకు తప్ప వేరే వారికి అవకాశం రాదు అనే ధోరణితో గురుకుల సరఫరాలలో నాణ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సేవా దృక్పథంతో పనిచేసే చాలామంది టెండర్లలో పాల్గొనే అవకాశం లేకుండా పోతున్నది నాణ్యతలేని సరుకుల సరఫరా వల్ల విద్యార్థులకు సరైన పౌష్టిక



ఆహారం లేక శారీరక దృఢత్వాన్ని కోల్పోతు విద్యాభివృద్ధికి ఆటంకం ఏర్పడుచున్నది. అందరికీ టెండర్లతో పాల్గొనే అవకాశం కల్పించి నాణ్యమైన సరుకులు అందజేసేటట్లు చూసి విద్యార్థుల విద్య అభివృద్ధికి, ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఓబీసీ మచ్చ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర కుమార్, ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్, ద్వారక మండల ప్రధాన కార్యదర్శి సంఘాల ఆనంద్,ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రాజా,యువ మోర్చా దామోదర్ పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతదేశం – పాకిస్తాన్ మధ్య భీకర యుద్ధం జరిగిన సందర్భంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్ళి తాండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని తపిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా, కడప డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం.ఇ కిఫాయతుల్లా సోమవారం గోరంట్ల మండలం కళ్ళి తాండాకు చేరుకొని వీర జవాను సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అదే విధంగా మురళి నాయక్ ఇంటికి చేరుకొని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం మురళి నాయక్ తల్లి దండ్రులను పరామర్శించి ధైర్యం నింపారు. మీ కుమారుని మరణం వృథా కాదని దేశం గుర్తించుకొని వుంటుందని మనో ధైర్యంగా వుండాలని చెప్పారు. భారత సైన్యంలో అగ్నివీర్‌గా పనిచేస్తూ అమరుడైన సైనికుడి వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికీ కాంగ్రెస్ పార్టీ



డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా కడప డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి మట్లాడుతూ ఆ కుటుంబానికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన పారితోషికాలు అందెందుకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మదృష్టికి తీసుకొని వెళ్తామని మురళి నాయక్ తల్లి దండ్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా వైయస్ఆర్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గోన్నారు.

## ఘనంగా చోళ సముద్రం మురళి జన్మదిన వేడుకలు..

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించుకు న్నారు, సోమవారం పుట్టినరోజు సందర్భంగా కూడేరు శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నందు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చోళ సముద్రం మురళికి పుట్టినరోజు శుభాకాంక్షలు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కూడేరు మండల వ్యాప్తంగా పార్టీ కోసం అహర్నిశలు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటుం టాడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు, సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ముఖ్యమైన నాయకుడుగా వారి మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయాడు అని మండల నాయకులు తెలియజేశారు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ



సంతోషాలతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన సేవలు కొనసాగించేలాగా దీవించాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు,ఈకార్యక్రమంలోజిల్లా టీడీపీ నాయకులు వెంకటప్ప, లచ్చి,టీడీపీ మండల ప్రదాన కార్యదర్శి గుండా శివయ్య, మండల టీడీపీ నాయకులుజయప్రకాష్ గౌడ్, పుట్టానరేష్, కలగళ్ల అంజింగౌడ్,ఇప్పేరు దేవరాజ్,నాగిరెడ్డి పల్లి హరి.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్‌కు శుభాకాంక్షల వెల్లువ..

### అభినందనలు తెలిపిన ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ గా నియమితులైన శుభ సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అందులో భాగంగా సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు, టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, కురబ సాధికారిక కమిటీ సభ్యులు కురబ నారాయణస్వామి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. కుంచెపు వెంకటేష్,కూచి హరి,కృష్ణ కుమార్,డిష్ ప్రకాష్,మున్వర్,బి ఆదినారాయణ,దండు సీనా,పోతుల లక్ష్మి నరసింహులు,రెడ్డిపల్లి నాయుడు,బెస్త నారాయణ,బండి పరుశరామ్,వెంకటప్ప,డి వి నాయుడు,సుందర్,అశోక్,శ్రీధర్, లక్ష్మి ప్రసాద్,సుభాష్ చంద్రభోష్,రాజు యాదవ్, శుభాకాంక్షలు తెలిపారు.



# రీసర్వే జరిగే గ్రామాల్లో ఆర్డీవోలు పర్యవేక్షణ చేపట్టాలి..

## – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో రీసర్వే జరిగే గ్రామాలలో సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షణ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లతో పిజిఆర్ఎస్, రీ సర్వే అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విజయసారధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 32 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో విడత ఏప్రిల్ నెల 23వ తేదీ నుంచి 23 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతూ ఉందని తెలిపారు, రీ సర్వే జరిగే గ్రామాలలో సర్వే పనులు ఎలా జరుగుతున్నాయో సంబంధిత ఆర్డీవోలు పరిశీలించాలని తెలిపారు. రెవెన్యూ మరియు సర్వే బృందం టీంలుగా ఏర్పడి విజయవంతం చేయాలన్నారు. ప్రజల నుండి అందిన సమస్యలను సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన వినతలను సంబంధిత ఎమ్మార్వోలు అర్జీదారుల అర్జీలు పరిష్కరించేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని పేర్కొన్నారు.



## 20 నుండి కాలవ క్రికెట్ లీగ్ పోటీలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: మే 28న దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈనెల 20వ తేదీ నుండి రాయదుర్గం నియోజకవర్గంలో కేసీఎల్ 2 (కాలవ క్రికెట్ లీగ్) పేరుతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ తనయుడు కాలవ భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ లీగ్ పోటీల్లో నియోజకవర్గం నుండి సుమారు వంద టీం లు పేర్లు నమోదు చేసుకునే ఆవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. టీంల రిజిస్ట్రేషన్ కోసం ఎలాంటి ఫీజులు ఉండవని తెలియజేశారు. మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.30 వేలు, రన్నరప్ గా నిలిచిన జట్లకు రూ.15వేలు ప్రోత్సాహక బహుమతి గా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మండల స్థాయిలో టాప్ ఫోర్ లో నిలిచిన జట్లు సెమి ఫైనల్ అందులో గెలుపొందిన రెండు జట్లకు ఫైనల్ ఉంటుందని తెలిపారు. ఫైనల్ లో గెలుపొందిన జట్టుకు రూ.1 లక్ష నగదు తో పాటు ఎన్టీఆర్ ట్రోఫీ , రన్నరప్ గా నిలిచిన జట్టుకు రూ.50 వేల నగదు ప్రైజ్ మనీగా ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ జట్ల వివరాలను 12వ తేదీ నుండి ఈనెల 18వ తేదీ లోగా రిజిష్టర్ చేసుకోవాలని ఆయన సూచించారు.

## బుగ్గ – రాయలచెరువు రోడ్డుకు శంకుస్థాపన



తాడిపత్రిమేజర్ న్యూస్: యాడికి మండలం నిట్టూరు గ్రామం వద్ద బుగ్గ నుండి రాయలచెరువు రోడ్డుకు సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గ రాయలచెరువు రోడ్డు నిర్మాణం 4 కోట్ల నాబార్డు నిధులతో నిర్మితమవుతోంది. ఈ రోడ్డు నిర్మాణం వల్ల రెండు జిల్లాల సరిహద్దు ప్రజలకు ప్రయాణం సులభతరమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, ఆర్‌బి అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు



గుమ్మగట్ట మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలో గుమ్మగట్ట గ్రామంలో ఉండు స్వచ్ఛభారత్ కార్మికుడు తిప్పే స్వామి కుమారుడు తిప్పేరుద్ర వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మండల కన్వీనర్ గిరి మల్లప్ప. క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న, సర్పంచ్ కె కె.విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, మంజమ్మ వైఫ్ తిప్పేస్వామి వారి పిలుపుమేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు తిప్పే రుద్ర, అచ్చన ,లను, , దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ళ బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో , గ్రామ పెద్దలు సదాశివ, పై దొడ్డి రాజు, సిద్ధ లింగప్ప, ఐ టి డి పి మండల అధ్యక్షుడు రవిచంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేరుపోగు రాష్ట్ర పర్యటనకు మాదిగలు తరలిరండి..

### – జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు

తాడిపత్రి మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా లో మాదిగలకు సమన్యాయం కోసం రాష్ట్ర పర్యటనలో భాగంగా విచ్చేయుచున్న ఏపీ ఎమ్మార్పీఎస్ మరియు తెలుగు రాష్ట్రాల చైర్మన్ శ్రీ పేరు పోగు వెంకటేశ్వరరావు శనివారం 17నా జరుగు సభను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ రోస్టర్ లో ఒకటి ఉప కులానికి,ఏడు మాదిగలకు ఏడు మాలలకు ఇచ్చి ముందు వరుసలో మాదిగలకు ఇచ్చి సమన్యాయం చేయాలని రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ సభకు మాదిగలు పెద్ద ఎత్తున తరలి రావాలని విజయవంతం చేయాలని కోరారు.

## టైరు పేలి బొలెరో వాహనం బోల్తా

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కసాపురం గ్రామ సమీపాన జాతీయ రహదారిలో సోమవారం సాయంత్రం బొలెరో వాహనం టైరు పేలి కారు బోల్తా పడింది. పులివెందుల నుంచి అరటికాయల లోడుతో కర్ణాటకలోని టిపటూరుకు వెళుతున్న బొలెరో వాహనం టైరు పగిలిపోవడంతో వెనుక వైపుకు తిరిగి రోడ్డు పక్కకు బోల్తా పడింది ఈ సమయంలో రోడ్డుపై ఎలాంటి వాహనాలు తిరగకపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. బొలెరో వాహనంలో ఉన్న డ్రైవరు క్లీనర్లు క్షేమంగా బయటపడ్డారు అరటి గెలలు, అరటికాయలు రోడ్డుపై చెల్లా చదురుగా పడిపోయి వ్యాపారికి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది.

## ఘనంగా మొలకల పున్నమి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని గీతా మందిరం వద్ద పున్నమి సందర్భంగా శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక అలంకరణతో పాటు పూజలు, భజ నాలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ అధ్య క్షుడు దాదెం వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు అందించారు పలు గ్రామాల్లో దేవాలయా లు యందు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పున్నమి సందర్భంగా ప్రత్యేక అలంకరణ, చిన్నా రుల మొలకల ఆటలు, ప్రతి ఇంట మొలక విత్తుకొని ఆటపాటలతో చిన్నా రులు సందడిగా పండుగను ఆనం దంతో ఆస్వాదిం చారు. గ్రామ పెద్దలు విశిష్టతను దేవాలయాల వద్ద సమగ్రంగా వివరించారు.

## వ్యక్తి ఆత్మహత్య

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని గ్రామదట్ల గ్రామానికి చెందిన మద్దాన స్వామి (36) అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజా మున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కూలీ పనులతో జీవనం సాగించే మద్దాన స్వామి తాగుడుకు బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు .మృతుడికి భార్య శంకరమ్మ తో పాటు ముగ్గురు ఆడపిల్లల సంతానం. తండ్రి ఓబులేసుపిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## సూర్యప్రభ వాహనోత్సవంలో వేంకటేశ్వరుడు

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలో వెలిసిన శ్రీ ప్రసన్న వేంంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారిని సూర్యప్రభ వాహనోత్సవంలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి ఆలయంలో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు సూర్యప్రభ వాహనోత్సవంలో స్వామి వారిని ఊరేగించారు. ఆలయం నుండి బయలుదేరిన ఈ ఊరేగింపు వినాయకసర్కిల్, పాతబస్టాండ్ మీదుగా లక్ష్మీబజార్ వరకు నిర్వహించారు.



## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబంకు వ్యవసాయ, రెవెన్యూ అధికారుల పరామర్శ



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన హరిజన రాముడు అనే రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖాధికారి పెన్నయ్య, రెవెన్యూ శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి, ఎంపిఈఓ శివలత, ఏఈఓ రాఘవేంద్ర పాల్గొన్నారు. కుటుంబ పరిస్థితిని సమీక్షించి, ప్రభుత్వం నుండి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## లేబర్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ , ఏడిసిసి ఛైర్మన్‌కు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా నియమితులైన వెంకట శివుడు యాదవ్, ఏడిసిసి చైర్మన్ గా నియమితులైన ముంటిమడుగు కేశవరెడ్డి లను సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిట్టూరు శివ పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ జయంతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బుద్ధ విహార్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బుద్ధ విహార్ కాలనీలో సెరా పర్యవేక్షణలో అన్నదానం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ కృష్ణమూర్తి, రవీంద్ర శిశు శక్తి సదన్ సభ్యులు సునీత పాల్గొన్నారు. బుద్ధ జీవిత చరిత్రను వివరిస్తూ ఆయన సూచించిన శాంతి మార్గాన్ని అనుసరించాలన్నారు.

